AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 125 | శనివారం 23, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం..

2లో



- ఆ ఆలోచనను పక్కన పెట్టాలి..
- ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవచ్చు..
- దేశ నిర్మాణంలో కాక పాత్ర కీలకం
- తెలంగాణ ఉద్యమంలో కాకా ఫ్యామిలీ కీలకం
- దేశం కోసం గాంధీ కుటుంబం ఎలానో
- తెలంగాణకు కాకా కుటుంబం అలా
- కాకా విగ్రహానికి పూలమాలలు వేసి
- నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం రేవంత్ హామీనిచ్చారు. కళాశాల సమయంలో భవిష్యత్ కు బంగారు పునాదులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే వీలైనంత ఎంజాయ్ చేస్తూనే భవిష్యత్ వైపునకు సరైన దిశలో అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లకు బానిస కాకూడదని చెప్పారు.



## గుడ్ న్యూస్.. పెండింగ్ చలాన్లపై ఆఫర్

వార్త 2లో



## గవర్నర్‌కు బీజేపీ నేత రఘునందన్ రావు ఫిర్యాదు

వార్త 2లో



## కరీంనగర్-తిరుపతి రైలు వారానికి ఇక 4 రోజులు..

వార్త 2లో



## శ్రీశైలంలో మూడు రోజులపాటు ఆర్జిత సేవలు రద్దు

వార్త 2లో

## ఓటు వజ్రాయుధం

వార్త 2లో

## దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కులేదు : భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఇండియా కూటమి శుక్రవారం ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియంతృత్వ పోకడలతో మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదని.. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పార్లమెంటు భవనంలో దాడిపై వివరణ ఇవ్వాలని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పార్లమెంటును రక్షించలేని బీజేపీ.. దేశ రక్షణను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నేత, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికయ్యారు. ఇవాళ జరిగిన ఎగ్జిబిషన్ మేనిజింగ్ కమిటీ సమావేశంలో శ్రీధర్ బాబును ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. కాగా, ప్రతి ఏడాది హైదరాబాద్ మహానగరంలో నాంపల్లిలో నూమాయిష్‌ను ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశం నలుమూలల నుంచి ఈ నూమాయిష్‌కు ప్రజలు తరలివస్తుంటారు. ఈ సారి కూడా జనవరిలోనే నూమాయిష్‌కు రంగం సిద్ధమవుతున్నది. తాజాగా నిర్వహకులు స్టాల్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణ భవన్‌లో 'స్వేద పత్రం' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

వార్త 2లో

## జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి నిరసన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :




పార్లమెంటులోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శుక్రవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా విపక్ష నేతలు నిరసనలో పాల్గొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట ఈ కార్యక్రమం చేపట్టారు. భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దాంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ సభాపతులు విపక్ష ఎంపీలపై వేటువేశారు. మొత్తం 146 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ వద్ద విపక్ష పార్టీలకు చెందిన నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు నేతలు ఈ ఆందోళనలో భాగమయ్యారు.

## న్యూఇయర్ సందర్భంగా అప్రమత్తంగా ఉండండి: డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



2024 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవిగుప్తా నార్కోటిక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనపై డీజీపీ రవిగుప్తా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో నార్కోటిక్ బ్యూరో అధికారులు, కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ%ొా% డ్రగ్స్ నియంత్రణపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం పేరుతో సంబరాలు జరుపుకుంటారని, అయితే పోలీసు సిబ్బంది అలర్ట్‌గా ఉండాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, డ్రగ్స్ రాకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది

వార్త 2లో

# గుడ్ న్యూస్.. పెండింగ్ చలాన్లపై ఆఫర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ ప్రకటించింది. పెండింగ్ చలాన్లపై మరోసారి భారీ డిస్కౌంట్ ఇచ్చేందుకు తెలంగాణ పోలీసుశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ చలాన్లను త్వరగా చెల్లించేందుకు వాహనదారులకు రాష్ట్ర పోలీసులు బారీ రాయితీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. గతంలో ఇచ్చిన దానికన్నా ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చేందుకు పోలీసులు ముందుకు వచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లు డిస్కౌంట్‌తో కట్టవచ్చని తెలిపింది. ఆర్టీసీ డ్రైవర్స్, తోపుడు బండ్ల వారికి 90 శాతం డిస్కౌంట్, టూవీలర్ చలాన్లకు 80 శాతం డిస్కౌంట్, ఫోర్ వీలర్స్, ఆటోలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించారు. లారీలతో పాటు ఇతర హెవీ వెహికిల్స్‌కి 50 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. ఆన్‌లైన్‌తో పాటు మీసేవ సెంటర్స్‌లో డిస్కౌంట్‌లో చలాన్స్ పేమెంట్ చేసే అవకాశాన్ని పోలీస్ శాఖ కల్పించింది. 2022లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు తెలంగాణ వ్యాప్తంగా 300 కోట్ల చలాన్స్ వసూలు అయ్యాయి. ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లకు డబ్బులు సరిగా వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాహనదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ శాఖ తెలిపింది.

# గవర్నర్‌కు బీజేపీ నేత రఘునందన్ రావు ఫిర్యాదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ప్రచారం చేశారని బీజేపీ నేత రఘునందన్ రావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గవర్నర్ తమిలిసై సౌందర రాజన్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు ఎన్నికలకు ముందు దుబ్బాక నియోజకవర్గానికి చెందిన వెంకటయ్యను గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నియమించిందని, అతని భార్య సర్పంచ్ గా కూడా వ్యవహరిస్తోందన్నారు. ఒక రాజ్యాంగ బద్ధమైన పదవిలో బాధ్యతలు తీసుకున్న వెంకటయ్య బీఆర్ఎస్ తరపున ఎన్నికల ప్రచారం, డబ్బు, మద్యం పంపిణీలో చురుకుగా పాల్గొన్నారని ఇందుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలతో గవర్నర్ కు ఫిర్యాదు చేశానన్నారు. అధికార హోదాను దుర్వినియోగానికి పాల్పడిన వెంకటయ్యను వెంటనే ఆ పదవి నుంచి తొలగించి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. తన విజ్ఞప్తిపై గవర్నర్ స్పందిస్తూ.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినట్లు తెలిపారు.

# కరీంనగర్-తిరుపతి రైలు వారానికి ఇక 4 రోజులు.. బండి సంజయ్

కరీంనగర్,అక్షిత ప్రతినిధి :

జిల్లా ప్రజలకు శుభవార్త. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు ఇకపై వారానికి నాలుగు రోజులపాటు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. ప్రస్తుతం ఆదివారం, గురువారం మాత్రమే నడిచే ఈ రైలు ఇకపై వారంలో 4 రోజులపాటు నడవనుంది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈరోజు న్యూఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి రైల్వే పెండింగ్ పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలు ప్రయాణీకులతో విపరీతమైన రద్దీ ఏర్పడినందున%ాా% వారానికి 4 రోజులపాటు పొడిగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆది, గురువారాల్లో మాత్రమే నడుస్తున్న ఈ రైలును మరో రెండ్రోజులు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశాలను సమీక్షించిన అనంతరం రెండు, మూడు రోజుల్లో ఏయే రోజు రైలును నడపాలనే దానిపై ప్రకటన చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# శ్రీశైలంలో మూడు రోజులపాటు ఆర్జిత సేవలు రద్దు

శ్రీశైలం, అక్షిత ప్రతినిధి :

శనివారం వైకుంఠ ఏకాదశి. తర్వాత రెండు రోజులు వరుసగా సెలవులు. దీంతో శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు శనివారం నుంచి మూడు రోజులపాటు ఆర్జిత అభిషేకాలు నిలిపివేశారు. భక్తుల రద్దీ పెరిగే అవాకశం ఉండటంతో డిసెంబర్ 23, 24, 25 తేదీల్లో గర్భాలయ, సామూహిక అభిషేకాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా రోజుకు నాలుగు సార్లు స్వామివారి స్పర్శ దర్శనానికి అకాశం కలిపిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత టికెట్లను దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా తీసుకోవచ్చని తెలిపారు.

# తెలంగాణ భవన్‌లో 'స్వేద పత్రం' పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచింది. పల్లె ప్రగతి నుంచి మొదలుకుంటే టీఎస్ ఐపాస్ వరకు ప్రతి పథకం.. అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించింది. అనేక అభివృద్ధి పథకాలతో పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయి. అనేక సంక్షేమ పథకాలతో పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ఎంతో ప్రయోజనం జరిగింది. అంత గొప్పగా ప్రజా పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలపై వివరణ ఇచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. తొమ్మిదిన్నరేళ్ల పాలనపై స్వేదపత్రం పేరిట పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ పార్టీ సర్వం సిద్ధం చేసింది. తెలంగాణ భవన్‌లో శనివారం ఉదయం 11 గంటలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు.



# విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం..

### ఆ ఆలోచనను పక్కన పెట్టాలి.. ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవచ్చు.. దేశ నిర్మాణంలో కాక పాత్ర కీలకం తెలంగాణ ఉద్యమంలో కాకా ఫ్యామిలీ కీలకం దేశం కోసం గాంధీ కుటుంబం ఎలానో తెలంగాణకు కాకా కుటుంబం అలా కాకా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం రేవంత్ హామీనిచ్చారు. కళాశాల సమయంలో భవిష్యత్ కు బంగారు పునాదులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే వీలైనంత ఎంజాయ్ చేస్తూనే భవిష్యత్ వైపునకు సరైన దిశలో అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లకు బానిస కాకూడదని చెప్పారు. డబ్బులుంటేనే రాజకీయాలు అనే ఆలోచనను పక్కన పెట్టాలి.. ఇందిరమ్మ ఇంట్లో నివసించే సామాన్యుడు కూడా ఎమ్మెల్యేగా గెలవచ్చు.. అది కూడా ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లి సేవ చేస్తే ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని తెలిపారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ లా కాలేజీ అల్‌మని మీట్, గ్రాడ్యుయేషన్ డేలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, నిరుద్యోగుల పోరాటం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కఠోర దీక్షతో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిని అయ్యానని, ఎంతో మంది పోటీలో ఉన్నా కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తనకు అవకాశం ఇచ్చారని తెలిపారు. గడ్డం వివేక్, వినోద్ రామాయణంలో లవకుశలు లాంటివారని కొనియాడారు. ఎంత సంపాదించామనేది కాదు.. సమాజానికి ఎంత పంచామనేది సామాజిక బాధ్యత అనేది కాకా విధానమన్నారు. అటువంటి కాకా వెంకటస్వామి వర్ధంతి రోజు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం గొప్ప కార్యక్రమమని అన్నారు. గత 50 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాకా సొంతమని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశ నిర్మాణంలో ఆయన వారి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు విద్యనందిస్తున్న ఘనత కాకా కుటుంబానిదేనని ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమంలో కాకా ఫ్యామిలీ ముందుందన్న సీఎం రేవంత్.. ఢిల్లీలోని కాంగ్రెస్ ఆఫీస్ కూడా కాకా పేరునే ఉందని తెలిపారు. దేశ నిర్మాణంలో కూడా కాకా పాత్ర ఉందన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎలానో తెలంగాణకు కాకా కుటుంబం అలా అని చెప్పుకొచ్చారు. బీఆర్ అంబేద్కర్ కాలేజీ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి చేయూతనందించేందుకు సిద్ధమని రేవంత్ హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తాము అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం రేవంత్ హామీనిచ్చారు. కళాశాల సమయంలో భవిష్యత్ కు బంగారు పునాదులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే వీలైనంత ఎంజాయ్ చేస్తూనే భవిష్యత్ వైపునకు సరైన దిశలో అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి చెడు అలవాట్లకు బానిస కాకూడదని చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత తమ ప్రభుత్వాని దన్నారు. అందుకే విద్యార్థులంతా మంచిగా చదువుకుని సర్కార్ కొలువు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు కాలేజీలో కాకా విగ్రహాన్ని సీఎం రేవంత్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది

హైదరాబాద్:

పార్లమెంట్‌లోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ , రాజ్యసభ 146 మందికి పైగా ఎంపీలను సస్పెండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి( దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ఇండియా కూటమి పక్షాల నేతలు ధర్నా చేశారు. 'సేవ్ డెమోక్రసీ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పే ధైర్యం లేక ఎంపీలను సస్పెండ్ చేసింది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాచౌక్ ఎత్తివేస్తే..కాంగ్రెస్ కోర్టుకి పోయి ధర్నా చౌక్ కోసం కొట్లాడింది. నియంతృత్వ పోకడలతో వెళ్లినందుకే బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ది చెప్పారు. బీజేపీకి కూడా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.



## బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుంది: మంత్రి జూపల్లి కృష్ణారావు

బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన కేసీఆర్‌ని ప్రజలు గద్దె దించారు. పార్లమెంట్ ఎంపీలను సస్పెండ్ చేసిన మోదీని కూడా ప్రజలే గద్దె దించుతారని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ఓటు వజ్రాయుధం

### ఓటర్ ను చైతన్యపర్చే పోస్టర్ డిజైన్ ఎస్ఇసి పోటీలో ప్రథమ బహుమతి వికాస్ రాజు నుంచి వెంకటేశ్ కు బహుమతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన పోస్టర్ డిజైన్ పోటీలో సృజనాత్మక ఓటర్ ను చైతన్య పర్చే పోస్టర్ డిజైన్ చేసి ప్రథమ బహుమతి నగదు ప్రశంశ పత్రాన్ని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కార్టూనిస్టు వద్దేపల్లి వెంకటేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో వికాస్ రాజ్ ప్రథమ బహుమతి కింద రూ.20,000 రూపాయలు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. అవినీతి రాజకీయాలను ఓటు అనే వజ్రాయుధంతో తరిమి కొట్ట వచ్చని, నోటు గాలంలో ఓటు పడేయవద్దని పోస్టర్ డిజైన్ చేసినందుకు వెంకటేశ్ ప్రథమ బహుమతి చేజిక్కించుకున్నారు. పోస్టర్ల డిజైన్లకు రాష్ట్ర వ్యాపితంగా 700 మంది తమ డిజైన్లు పంపగా 12మంది పోస్టర్లు ఎంపికయ్యాయి. అందులో మిర్యాలగూడ వాసి వెంకటేశ్ ప్రథమ బహుమతి సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అయినప్పటి గత 15 సంవత్సరాలుగా పత్రికల్లో, కార్టూన్స్ ప్రదర్శనల్లో కార్టూన్స్ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వస్తున్నారు. ప్రథమ బహుమతి సాధించిన వెంకటేశ్ ను పలువురు అభినందించారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన శ్వేతపత్రంలో స్పష్టత లేదు: ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్:

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ పెట్టిన శ్వేతపత్రంలో స్పష్టత లేదని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎందుకు చర్చ జరపలేదు. గతంలో మా దగ్గర సాక్షాలు ఉన్నాయని చెప్పిన కాంగ్రెస్ నేతలు.. విచారణకు ఫిర్యాదు చేద్దామంటే సరైన సహకారం అందలేదన్నారు. ఇప్పుడు ఉన్న గవర్నమెంట్ వాళ్లదే కదా.. అయినా ఎందుకు చర్చించలేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై కేంద్రానికి సీబీఐ ఎంక్వయిరీ కోసం కాంగ్రెస్ లేఖ రాయాలని డిమాండ్ చేశారు. మా కంటే ఒక సీటు తక్కువ ఉన్న ఎంఐఎం పార్టీ నేతల కంటే మాకు మాట్లాడేందుకు తక్కువ సమయం కేటాయించారని.. ఇదెక్కడి సంప్రదాయమని అసెంబ్లీ వ్యవహారాలు చూసుకునే వారిని ప్రశ్నించామన్నారు.మోటార్లకు మీటర్లు అని బీజేపీ పార్టీని బదనాం చేయాలని చూశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజం చెప్పారని.. ఆయనకు బీజేపీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.మోటార్లకు మీటర్లు పెట్టి డబ్బులు వసూలు చేయాలని చెప్పలేదని క్లారిటీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

## 6 గ్యారెంటీల్లో మిగిలిన వాటిని త్వరగా అమలు చేయాలి: సూర్యనారాయణ గుప్తా

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల్లో మిగిలిన త్వరగా అమలు చేయాలని బీజేపీ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాతెలిపారు. శుక్రవారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సర్కార్ ఖజానా ఖాళీ చేసిందన్న విషయం కాంగ్రెస్‌కు కూడా తెలుసునని చెప్పారు.మహాలక్ష్మి స్కీమ్2లో ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే ఇంప్లిమెంట్ చేశారన్నారు. మిగిలినవి ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మోదీ ఫోటోను పెట్టడం లేదన్నారు. అక్బరుద్దీన్ సమయం దొరికినప్పుడల్లా బీజేపీపై అక్కసు వెళ్లగక్కుతున్నాడని మండిపడ్డారు. ఎంఐఎం మతతత్వ పార్టీ అని నిన్నటితో తేలిపోయిందని చెప్పారు. హిందువులంతా ఒకసారి ఆలోచన చేయాలని ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.

## నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి: పైడి రాకేష్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం యువత, నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిపేర్కొన్నారు. శుక్రవారం నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ గ్యారెంటీలను అమలు చేయడం సాధ్యం కాదని ప్రజలను మానసికంగా ప్రిపేర్ చేయడానికే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు, యువత మరోసారి అన్యాయం చెయొద్దని చెప్పారు. మెగా డీఎస్సీతో పాటు 2 లక్షల ఖాళీలు భర్తీ చేయాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు.



# ఘోర రోడ్డు ప్రమాదం నాలుగురు మృతి,ముగ్గురికి తీవ్ర గాయాలు.





**వరంగల్, అక్షిత బ్యూరో: హన్మకొండ జిల్లా:**

ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట శివారులోతెల్లవారుజామున లారీ కారును ఢీకొన్న ప్రమాదంలో కారులోని నలుగురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి. మృతులు ఏటూరునాగారం కు చెందిన వారీగా గుర్తింపు.

మంతెన కాంతయ్య 72
మంతెన శంకర్. 60
మంతెన భారత్ 29
4 మంతెన చందన 16
చనిపోయారు.ఎంజీఎం మార్చురీ లో ఉన్నారు.
మంతెన రేణుక 60
మంతెన భార్గవ్. 30
మంతెన శ్రీదేవి. 50
గాయాలు వరంగల్ ఎంజిఎం లి చికిత్స పొందుతున్నరు.

# కోదండ రామ్ ను కలిసిన బి.జి.ఆర్



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రొఫెసర్ కోదండ రామ్ ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి దుర్గం రాజేశ్వర్. హైదరాబాదులో శుక్రవారం ఆయన్ని కలిసి పూలబొకే ను అందించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థుల యూనివర్సిటీ పరిధిని మారుస్తూ తీసుకున్న నిర్ణయం నేటికి అమలు కావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలను తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలను శాతవాహన యూనివర్సిటీ పరిధిలోకి మార్చినా సంగతి గుర్తు చేశారు. అయితే ఈ ఫైల్ గత 5 సంవత్సరాలు గా మాజీ ముఖ్యమంత్రి వద్ద ఉండటం, ఆయన దీనిపై దృష్టి పెట్టకపోవడంతో ఇప్పటికీ పెండింగ్ లో ఉన్నదని గోవర్ధన్ రెడ్డి కోదండరాం దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో ఈ విషయంపై ఆరా తీస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఘనంగా గణిత దినోత్సవం

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

అదిలాబాద్ జిల్లా మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల గిర్నూర్ లో ప్రపంచ గణిత మేధావి రామానుజన్ గారి జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఉపయోగపడే విధంగా, కృత్యాధార బోధన వీలయ్యేలాగా పిల్లలతో, చతుర్విధ ప్రక్రియలు చేయించడానికి వీలుగా, పరమపద సోపాన పట్టిక రూపొందించడం జరిగింది. విద్యార్థులతో కృత్యలు చేయించడం జరిగింది,పాఠశాల ఉపాధ్యాయులు సుమలత గారు పరమపద సోపాన పట్టిక గురించి విద్యార్థులకు చెప్పడం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కొమ్ము రవికుమార్ హాజరైనారు, పాఠశాల ఉపాధ్యాయులు సదానందం గారు, సహాఉపాధ్యాయులు ప్రణయ పాల్గొన్నారు.



# ఏఐసీసీ కీలక కమిటీలో తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా ఆదిలాబాద్ జిల్లా వాసి తుల అరుణ్ కుమార్ నియామకం.....

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంఖా మ్రోగించి అధికారం చేపట్టిన విషయం మనందరికీ తెలిసిందే.పదేండ్ల తరువాత అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ కార్యకర్తలకు,కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన ముఖ్య నేతలకు పదవులు వరిస్తున్నాయి. అనూహ్యంగా ఢిల్లీ అధిష్టానం నుండి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు కీలక విభాగాల్లో ముఖ్య పదవులను తెలంగాణాకు చెందిన యువ నాయకులను ఎంపిక చేసి నియామకం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల సమయంలో పార్టీ బలోపేతం కోసం,కార్యకర్తలకు అండగా ఉంటూ,నేనున్నాననే భరోసా కల్పిస్తూ విజయతీరాలకు చేర్చేలా తమవంతు సహాయ సహకారాలు అందించిన యువ నాయకులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారి సేవలకు గుర్తింపుగా అక్కున చేర్చుకొని ప్రతిఫలంగా అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ కీలక విభాగాలలో మంచి పదవులను ఇచ్చి పార్టీని ఇంకా రాబోయే ఇతరత్రా ఎన్నికల్లో విజయతీరాలకు చేర్చేలా యువ నాయకులకు పదవుల రూపంలో బిగ్ బూస్ట్ అందిస్తోంది.అందులో భాగంగా అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీలో ( ఏఐసీసీ ) కీలక విభాగం అయిన ఏఐసీసీ మేధో విభాగంలో అదిలాబాద్ జిల్లాకు చెందిన యువ నాయకున్ని తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా నియమించారు...ఏఐసీసీ అనుబంధ విభాగం అయిన కాంగ్రెస్ పార్టీ మేధో విభాగంలో " ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ " కు తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా దివంగత నేత తుల సుభాష్ ( ఉమ్మడి రాష్ట్ర ( ఏపీ )కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ) గారి తనయుడు ప్రముఖ సామాజిక సేవకులు,కాంగ్రెస్ పార్టీ యువ నేత తుల అరుణ్ కుమార్ ను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ చైర్ పర్సన్ డాక్టర్ గిరిజా వ్యాస్ గారు నియమించారు. విచార్ విభాగ్ అనేది కాంగ్రెస్ పార్టీ యొక్క మేధో విభాగం.పార్టీ సిద్ధాంతాలు మరియు విధానాలను ప్రజలకు వ్యాప్తి చెయ్యడానికి ఈ విభాగం బాధ్యత వహిస్తుంది.కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలకమైన విభాగం గా ఈ కమిటీ పేరొందింది.కాంగ్రెస్ పార్టీ కీలక కమిటీలో నియామకం పట్ల తుల అరుణ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తున్నారు...తుల అరుణ్ కుమార్ గారి తండ్రి దివంగత నేత తుల సుభాష్ తన మరణాంతరం వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరియు కాంగ్రెస్ శ్రేణులకు అండగా ఉంటూ,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.ఆనాటి కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అనిర్వచనీయ కృషిగావించారు. తండ్రి మరణానంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని తుల అరుణ్ కుమార్ తన తండ్రి పేరుమీదే వెల్ఫేర్ సొసైటీనీ స్థాపించి అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా కష్ట కాలంలో కూడా పేదలకు,బడుగు బలహీనవర్గాలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు అందించారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నాయకులు చెప్పినట్లుగా వివిధ రకాల పార్టీ కార్యక్రమాల్లో తూచా తప్పకుండా పాల్గొంటూ,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తూ,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ,యువ నాయకత్వాన్ని పోషిస్తూ,యువ నాయకుల చేరికలో కీలక పాత్ర పోషించారు.పైన తెలిపిన విధంగా ఇలాంటి అన్నీ రకాల అంశాలను వివరంగా పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏఐసీసీ లో కీలక విభాగం అయిన కాంగ్రెస్ పార్టీ మేధో విభాగం లో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమించింది.భవిష్యత్తులో రాబోయే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు అండగా ఉందనే భావన తేవడానికి కీలకమైన విభాగాలలో నియామకాలు చేస్తోంది.ఏదేమైనప్పటికీ అడవుల జిల్లాగా పేరుగాంచిన మారుమూల నియోజకవర్గం అయిన భోథ్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యొక్క కీలకమైన మేధో విభాగంలో ( విచార్ విభాగ్ ) తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియామకం అయిన తుల అరుణ్ కుమార్ ను ఆయన అనుచరులు ,అభిమానులు అభినందిస్తున్నారు.ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీకి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తుల అరుణ్ కుమార్ అభిమానులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.....

# కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వరంగల్ ఎంజీఎం దావాఖాన సూపరింటెండెంట్ డా, చంద్రశేఖర్



**వరంగల్,అక్షిత బ్యూరో:**

మళ్లీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి.దేశంలో వేగంగా విస్తరిస్తున్న కరోనా కొత్త వేరియంట్ జే,ఎన్-1 కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో అప్రమత్తమైన ఎంజీఎం వైద్యులు ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో ప్రత్యేక వార్డు ఏర్పాటు. 50 పడకలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు70 కి పైగా కోవిడ్ వెంటి లెటర్లు అందుబాటులో ఉన్నాయి.పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు భూపాలపల్లి జిల్లా కు చెందిన 65 సంవత్సరాల వృద్ధురాలు కరోనా లక్షణాలతో ఎంజీఎంలో చేరిక మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం సూచించిన ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్.

# ఆజం జాహి మిల్లు భూములలోనే కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**




ఆజంజాహి మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని సుప్రీంకోర్టు గతంలో తీర్పు ఇచ్చిందని ఈ తీర్పును అమలు చేయకుండా గత ప్రభుత్వము , కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, కొంతమంది స్వార్ధపరులు కుమ్మక్కై వారికి భూములు దక్కకుండా చేశారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ ఆరోపించారు 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్ ఏరియాలో న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆరేల్లి కృష్ణ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కార్మికులకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ ఇంటి స్థలాలు ఇక్కడ ఇవ్వకుండా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోమటిపల్లి గ్రామములో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ కార్మికులకు ప్లాట్లు కేటాయిస్తున్నామని 'కుడా' అధికారులు తప్పుడు పత్రాలతో సుప్రీంకోర్టుకు సమర్పించి కోర్టును తప్పుదారి పట్టించారని ఆయన అన్నారు అక్కడ ఎటువంటి సౌకర్యాలు వసతులు లేవని లేఅవుట్ చేసినట్లుగా పేపర్ మీద ప్రకటించి చేతులు దులుపుకున్నారని దీని వెనుక గత బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ,అధికారులు ఉన్నారని ఆయన ఆరోపించారు .మిల్లు భూములలో నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణానికి ఆరు ఎకరాలు పోగా ఇంకా 18 నుండి 22 ఎకరాల వరకు స్థలం ఉంటుందని ఈ స్థలమును కూడా అధికారులతో పాటు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నేసారని కనుక ఈ స్థలంలోనే కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఐ ఎఫ్ టి యు నగర ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేందర్ లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటులో ఎంపీల సస్పెన్షన్ వేటుపై కాంగ్రెస్ సిపిఐ నాయకులు నిరసన...

జనగామ, అక్షిత ప్రతినిధి:

ఎఐసిసి పిలుపు మేరకు పిసిసి అధ్యక్షులు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పార్లమెంట్లో ఎంపీలను సస్పెన్షన్ వేటు వేయడంతో బి.జె.పి ప్రభుత్వ నియంతృత్వ వైఖరి మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.



# ఎమ్మెల్యే పల్లాకు మల్లన్న కళ్యాణానికి ఆహ్వాన పత్రిక అందించిన అర్చక బృందం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ నియోజకవర్గంలోని శ్రీ శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం , జాతర బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో ఆహ్వానించిన ఆలయ ఈవో బాలాజీ, అర్చక బృందం... తెలంగాణలోని కొమురవెల్లి మల్లన్న జాతర అంటేనే అటు ఐలవోను మల్లన్న ఇటు కొమరవెల్లి మల్లన్న జాతరలకు కొత్త సంవత్సరం ప్రారంభంలోనే ఎంతో వైభవంగా జరిగే మల్లన్న కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి..,మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి, వివిధ రాష్ట్రాలకు చెందిన మల్లన్న భక్తులు, జనవరి సంక్రాంతి పండుగ పురస్కరించుకుంటూ ఉగాది, మహాశివరాత్రి వరకు బోనాలు ఎత్తుకొని శివసత్తుల విన్యాసాలతో శ్రీ కొమురవెల్లి దేవస్థాన ఆవరణ అంతా మారుమోగిపోతుంది. బంధుమిత్రులు, పిల్లాపాపలతో, యువకులు, మహిళలు, చలిని కూడా లెక్క చేయకుండా తండోపతండాలుగా తరలివస్తారు.

# మల్లన్న కళ్యాణానికి కొమ్మూరి దంపతులు రావాలని ఆహ్వానం పలికిన అర్చక బృందం





**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శుక్రవారం రోజున జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారిని కలసి జనవరి 7వ తేదీ నాడు జరిగే కోమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందించిన కోమురవెల్లి దేవస్థాన ఈఓ బాలాజీ, అర్చక బృందం, కోమురవెల్లి దేవస్థాన పూజారులు ఆహ్వాన



పత్రిక, కొమ్మూరు ప్రతాపరెడ్డి దంపతులకు అందజేసి ఆహ్వానించడం జరిగింది.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

జాతీయ గణిత దినోత్సవాన్ని అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ మ్యాథమెటికల్ జీనియస్ శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. గణితశాస్త్రం అభివృద్ధి మానవళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక ప్రగతి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని. ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నిత్యం జీవితం గణితం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు వివరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సురకంటి వనమాల, ప్రిన్సిపాల్ ఏనుగు ప్రశాంత రెడ్డి, హిమధర్, రాజేష్, వెంకట్ రావ్, ఎక్నత్, సంతోష్,రాజు, భుమేష్,ఆదిత్య, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# దయనీయ పరిస్థితులపై గ్రామీణ శ్రామికుల సమరశీల పోరాటాలు



వ్యవసాయ కార్మికులు-గ్రామీణ శ్రామికవర్గమైన వీరు భారతదేశంలో అత్యంత అట్టడుగు వర్గం. కట్టుబానిసలైన వ్యవసాయ కార్మికులు తమ ఉక్కు సంకెళ్ళ నుండి బంధ విముక్తులైనా ఆకలి, పెరుగుతున్న నిరుద్యోగమనే సంకెళ్ళలో ఇంకా బందీలుగానే మిగిలారు. వీరిలో చాలామంది భూమి లేని నిరుపేదలే. వారికి కేవలం తమ శ్రమను అమ్ముకోవడం మినహా జీవనం సాగడానికి ఎలాంటి ఇతరత్రా మార్గాలు వుండవు. 2011 జనాభా లెక్కల ప్రకారం, మొత్తంగా పెద్ద, ఒక మోస్తరు సాగుదారుల సంఖ్య 11,86,69,264గా వుండగా, వ్యవసాయ కార్మికుల సంఖ్య 14,43,29,833గా వుంది. కొనసాగుతున్న వ్యవసాయ సంక్షోభం లక్షలాదిమంది చిన్న, ఒక మోస్తరు రైతులను సాగు వదిలే పరిస్థితులకు నెట్టివేసింది. ఆ రకంగా వారు భూమిలేని వ్యవసాయ కార్మికులుగా మారిపోయారు. కేవలం రైతులే కాదు, చిన్న తరహా చేతివృత్తుల వారు కూడా తమ ఉపాధిని కోల్పోతున్నారు. వ్యవసాయ కార్మికులుగా పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆర్థిక సంక్షోభం ఫలితంగా పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా మారి, వీరికి ప్రత్యామ్నాయ గ్రామీణ లేదా పట్టణ ఉపాధి చూపించడంలో విఫలమైంది. సాగుదారుల కన్నా వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరగడంతో కూలీ డబ్బులపై ఆధారపడడం మరింత ఎక్కువైంది. సాధారణంగా, వీరికి ప్రభుత్వాలు కనీస వేతనాలు ప్రకటించవు. ఒకవేళ ప్రకటించినా చాలా తక్కువగా వుంటాయి, అంతకంటే పెద్ద సమస్య ఏమిటంటే, వీరికి కనీస వేతనాలు అమలు చేసే వ్యవస్థ ఏదీ లేకపోవడం. ఫలితంగా, వ్యవసాయ కార్మికుల వాస్తవ వేతనాలు కాలక్రమంలో పెరగకుండా పోయాయి.

### మహిళా కార్మికుల వేతనాలు మరీ తక్కువ

మహిళా వ్యవసాయ కార్మికుల వేతనాలు మరీ తక్కువగా వున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో అటువంటి పరిస్థితే వుంది. వ్యవసాయ కార్మికులు ఏకపక్షంగా రోజువారీ కూలీలపై పని చేయాల్సి వస్తోంది. కొంత అడ్వాన్స్ తీసుకోవడంతో గంటల తరబడి పని చేస్తున్నారు. వారిని దోపిడి చేసే స్థాయి ఇలా వుంది మరి. అంతకన్నా ఘోరమైన, దారుణమైన విషయం ఏమిటంటే, మహారాష్ట్ర, కర్ణాటకల్లో చెరకు తోటల్లో పనిచేసే మహిళా కూలీలు నెలసరి వచ్చిన సమయంలో కూలీ పోకుండా వుండేందుకు హిస్టరాక్టమీ (గర్భసంచి తొలగించుకోవడం) చేయించుకుంటున్నట్లు అనేక పరిశోధనలు, మీడియా వార్తల్లో వెల్లడైంది!!

### సంక్షేమ పథకాల కుదింపుకు కుతంత్రాలు

అరకొర ఆదాయాలు, పెద్దఎత్తున నిరుద్యోగం నెలకొన్న ఇటువంటి పరిస్థితుల్లో, వ్యవసాయ కూలీల జీవితాలు కేవలం సాంఘిక సంక్షేమ పథకాలు, ప్రభుత్వ రంగ సంస్థల సామాజిక సంక్షేమ చర్యలపై ప్రధానంగా ఆధారపడి వున్నాయి. అయితే, మొత్తంగా ఈ సామాజిక సంక్షేమ భావన అనేది ఇటు భారత పెట్టుబడిదారులకు, అటు విదేశీ పెట్టుబడిదారులకూ ఇరువురికీ ఆమోదయోగ్యంగా లేదు. ప్రస్తుతం, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో సామాజిక సంక్షేమ ప్రభుత్వమనే భావనే బలహీనమై పోతోంది. కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని మినహాయిస్తే, మిగిలిన చోట్ల ఆరోగ్య, విద్యా రంగాలతో సహా మొత్తంగా ప్రభుత్వ రంగం పెద్ద ఎత్తున ప్రైవేటీకరించ బడుతోంది. ఫలితంగా మన ప్రస్తుత, భవిష్యత్ కాలమంతా ప్రమాదంలో పడుతోంది. మోడీ ఆయన ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ఉచితాలు అంటూ వ్యాఖ్యానించడం ద్వారా కించపరుస్తున్నారు. పైగా ఆ సంక్షేమ పథకాలను, చర్యలను కుదిస్తామని, అంతం చేస్తామని సంకేతాలు పంపుతున్నారు. విద్య, ఆరోగ్యం, విద్యుత్ రంగాల ప్రైవేటీకరణతో, ప్రజా పంపిణీ వ్యవస్థను, ఇతర సామాజిక సంక్షేమ పథకాలను బలహీనపరచడంతో వ్యవసాయ కూలీలు ఈ సేవలకు కూడా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో అయితే ప్రభుత్వాలే ఈ సేవలను అందించేవి. ఇవి వారి జీవితాలపై అదనంగా పెను భారాన్ని మోపుతున్నాయి. అనివార్యమైన, మౌలిక అవసరాలుగా మారిపోయాయి. తక్కువ ఆదాయ పరిస్థితులు నెలకొనడంతో రుణాలు లేదా అప్పులు అనేవి వారికి ఏకైక ప్రత్యామ్నాయంగా మారిపోయాయి. తమ దుర్భర పరిస్థితులను ఎదుర్కొనాలంటే ఇది తప్పనిసరై పోయింది. దారిద్ర్యం కారణంగా ఆత్మహత్య చేసుకోవడమా లేక రుణాలు తీసుకుని, వాటిని తిరిగి చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడడమా వీటిల్లో ఏదోకదాన్ని ఎంచుకునే పరిస్థితి నెలకొంది. 2014లో వ్యవసాయ కూలీల ఆత్మహత్యల నమోదును చేపట్టారు. ఆ సమాచారాన్ని బహిరంగంగా విడుదల చేశారు. 2014లో 5650 మంది రైతులు, 6710 మంది వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు నమోదయ్యాయి. అంటే ఎంత ఒత్తిడితో కూడిన పరిస్థితులు నెలకొన్నాయో, అందులో వారెలా జీవిస్తున్నారో తెలుస్తోంది. గతేడాది ఎన్‌సిఆర్‌బి గణాంకాల రపకారం, 5563 మంది వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2014 నుండి మొత్తమ్మీద 40,685 మంది రైతు కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) ఒక్కటే వ్యవసాయ, గ్రామీణ కూలీలకు ఏకైక ఆశాకిరణంగా వుంది. గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత నిరుపేద, అణచివేతకు గురైన వర్గాలు మనుగడ సాగించడానికి ఇది బాగా సాయపడింది. వాస్తవాలన్నీ ఈ రీతిన వున్నప్పటికీ, ఈ పథకాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గత 9 ఏళ్ళుగా మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే వుంది. డిమాండ్ గల ఈ ఉపాధి పథకాన్ని మోడీ ప్రభుత్వం బలహీనపరిచింది. ఆ పథకానికి అరకొర నిధులు కేటాయిస్తూ, తక్కువ కూలీ రేట్లు అమలు చేస్తూ, సామాజిక ఆడిట్ వ్యవస్థను దెబ్బ తీస్తూ, ఈ పథకానికి సంబంధించిన కూలీలు, స్థానిక అధికారులను నిరుత్సాహపరుస్తూ అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల (ఆన్‌లైన్‌లో) హాజరు నమోదు, (కులాల వారీగా) నిధులు కేటాయింపు, వేతనాల చెల్లింపు వ్యవస్థల్లో మార్పులు చేసింది.

# లావా నుంచి కొత్త స్టార్మ్ 5జి మోడల్



**న్యూఢిల్లీ :**

దేశీయ మొబైల్ తయారీ సంస్థ లావా కొత్తగా లావా స్టార్మ్ 5జి మోడల్‌ను విడుదల చేసింది. 6.78 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ వెనుకవైపు 50 ఎంపి ప్రధాన కెమెరా, 8ఎంపి అల్ట్రా వైడ్ కెమెరా, సెల్ఫీ కోసం 16 ఎంపి కెమెరాతో ఆవిష్కరించింది. 5000 ఎంఎహెచ్ ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ సహా మైక్రో ఎస్‌డి కార్డ్ ద్వారా స్టోరేజీని 1 టిబి వరకు పెంచుకోవడానికి వీలుంది. 8జిబి, 128 జిబి వేరియంట్ ధరను రూ.13,499గా నిర్ణయించగా.. ప్రారంభ ఆఫర్ కింద కే.11,999కే అందిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

# షేర్‌చాట్‌లో 15% ఉద్యోగులపై వేటు

**న్యూఢిల్లీ:**

మోహల్లా టెక్‌కు చెందిన సోషల్ మీడియా వేదిక షేర్‌చాట్, షాట్ వీడియో ఎంటర్‌టైన్‌మెంట్ యాప్ మోజ్‌లో 15 శాతం ఉద్యోగులపై వేటు పడనుంది. తాజా తొలగింపుల్లో భాగంగా దాదాపుగా 200 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది జనవరిలోనూ 500 మందికి ఉద్వాసన పలికింది. వచ్చే ఏడాది, ఏడాదిన్నర కాలంలో కంపెనీ లాభాల్లోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఇందుకోసం 2024లో సంస్థ పునర్ వ్యవస్థీకరణ ప్రణాళికలు వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకునే యోచనలో ఉన్నామన్నారు.




# ప్రమాదకర స్థాయికి భారత అప్పులు..!




## జిడిపిలో 100 శాతానికి మించొచ్చు..ఐఎంఎఫ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ :**

మోడీ ప్రభుత్వం చేస్తున్న ఇబ్బడిమబ్బడి అప్పులపై అంతర్జాతీయ ఎజెన్సీలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. భారత అప్పులు ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. మధ్యస్థ కాలానికి జిడిపిలో ప్రభుత్వ అప్పులు 100 శాతానికి మించొచ్చని మంగళవారం హెచ్చరించింది. దీర్ఘకాల అప్పుల అధిక రిస్కులను ఎదుర్కోవడానికి భారత్‌కు గణనీయమైన పెట్టుబడులు అవసరమని ఐక్యరాజ్య సమితికి చెందిన ఐఎంఎఫ్ పేర్కొన్నట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. ఏడాది కాలం స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)కి సమానమైన అప్పులను 100 శాతంగా భావిస్తారు."ప్రాధాన్యంగా రాయితీతో కూడిన ఫైనాన్సింగ్ వనరులు, అదే విధంగా ప్రయివేటు రంగ పెట్టుబడులు, సమానమైన యంత్రాంగం అవసరం. అసాధారణమైన ఆర్థిక సహాయం లేకుండా లేదా డిఫాల్ట్‌కు వెళ్లకుండా ప్రభుత్వం దాని ప్రస్తుత, భవిష్యత్తు చెల్లింపు బాధ్యతలన్నింటినీ తీర్చగలిగితే దేశం రుణం స్థిరమైనదిగా పరిగణించబడుతుంది." అని ఐఎంఎఫ్ పేర్కొంది. "అధిక మూలధన వ్యయం, ఉపాధి ఆధారంగా ఇటీవల భారత వృద్ధి రేటు అంచనాలను మధ్యస్థ కాలానికి 6 శాతం నుంచి 6.3 శాతానికి పెంచినట్లు పేర్కొంది. భారత ఆర్థిక వృద్ధి సమతూల్యంగా ఉన్నప్పటికీ.. వచ్చే నష్టాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. సమీప కాలంలో ప్రపంచ వృద్ధి మందగమించడం ద్వారా భారత వాణిజ్యం ప్రభావితం కానుంది. సరఫరాలో లోపాలు తలెత్తడంతో కమోడిటీ ధరలు పెరుగొచ్చు.. దీంతో విత్త లోటుల ఒత్తిడి నెలకొనవచ్చు." అని ఐఎంఎఫ్ తెలిపింది. "దేశీయంగా వాతావరణ ప్రతికూలాంశాలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను మళ్లీ పెంచొచ్చు. అహార ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు పెరగొచ్చు. అంచనాల కంటే వినియోగదారుల డిమాండ్ పెరగడంతో ప్రయివేటు పెట్టుబడుల్లోనూ వృద్ధి చోటు చేసుకోవచ్చు. భారత్ 7-8 శాతం మధ్య వృద్ధి రేటును నమోదు చేయవచ్చు." అని పేర్కొంది. 2005-06లో భారత జిడిపిలో అప్పులు 81 శాతంగా ఉండగా.. 2021-22 నాటికి 84 శాతానికి ఎగిశాయని.. ఆ తర్వాత 2022-23లో 81 వాతానికి తగ్గాయని ఫండ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవి సుబ్రమణ్యయన్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఇటీవల అడ్డగోలుగా అప్పులు చేస్తోన్న విషయం తెలిసిందే. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి భారతదేశ మొత్తం అప్పులు రూ.205 లక్షల కోట్లకు చేరాయి. ఇంతక్రితం మార్చి త్రైమాసికం నాటికి రూ.200 లక్షల కోట్ల అప్పులున్నాయి. ఇదే సమయం నాటికి రూ.1.34 లక్షల కోట్లుగా ఉన్న కేంద్ర ప్రభుత్వ అప్పులు.. సెప్టెంబర్ ముగింపు నాటికి రూ.161.1 లక్షల కోట్లకు చేరాయి.

# కర్నూలుకు విస్తరించిన నివా బుపా

**బిజినెస్ బ్యూరో :**

ఆరోగ్య బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ (గతంలో మ్యాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్) తాజాగా కర్నూలుకు తన సేవలను విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలో ప్రజలకు తగిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా తన వ్యాపార అవకాశాలను మెరుగుపరుచుకోవాలని భావిస్తోందని నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ అంకుర్ ఖర్చందా తెలిపారు. నగరంలో నివసిస్తున్న గఅహిణులు, సీనియర్ సిటిజన్లను బీమా ఏజెంట్లుగా ప్రోత్సహించడం ద్వారా వారు ఆర్థికంగా స్వతంత్రులుగా మారేందుకు కంపెనీ తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు. వచ్చే ఏడాదిలో దేశ వ్యాప్తంగా దాదాపు 200 మంది సలహాదారులను నియమించుకోవాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది.

niva Bupa Health Insurance

# బజాజ్ ఆటో 'పల్సర్ మోనియా' కార్యక్రమం




**ముంబయి :**

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో తాజాగా బజాజ్ పల్సర్ మేనియా మాస్టర్స్ ఎడిషన్‌ను నిర్వహించినట్లు తెలిపింది. ముంబయిలో జరిగిన ఈ కార్యక్రమానికి 100 నగరాల నుంచి 2500పైగా మంది హాజరయ్యారని పేర్కొంది. ఇందులోని ప్రముఖ కళాకారులచే స్పెల్ బౌండింగ్ ప్రదర్శనలు, మైమర్చిపోయే స్టంట్ షోలు, వివిధ వినోద కార్యక్రమాలు వీక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్నాయని ఆ సంస్థ తెలిపింది.

# ఫ్లాష్‌తో 30 నిమిషాల్లో డెలివరీ : షాడోఫాక్స్




**న్యూఢిల్లీ :**

లాజిస్టిక్స్ సంస్థ షాడోఫ్యాక్స్ కొత్తగా 30 నిమిషాల్లోనే వస్తువులను డెలివరీ చేయడానికి ఫ్లాష్ బై షాడోఫాక్స్‌ను పరిచయం చేసినట్లు తెలిపింది. ఇది వ్యాపారులు, వినియోగదారులు తక్షణ డెలివరీ సేవలను పొందడానికి అనుమతిస్తుందని పేర్కొంది. తక్కువ ఖర్చుతో కూడిన చివరి మైల్ డెలివరీ పరిష్కారాలను అందించడం ద్వారా డుంజో ను ముందుకు తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం 50కి పైగా నగరాల్లో ఈ సేవలను అందుబాటు లోకి తెచ్చామని షాడోఫ్యాక్స్ కో ఫౌండర్ ప్రహర్ష్ చంద్ర పేర్కొన్నారు.

# ఏడాదిలో మరో 80 స్టోర్లు తెరుస్తాం

హైదరాబాద్ : ఇటలీకి చెందిన ప్రముఖ మాట్రిసెస్ బ్రాండ్ మాగ్నిఫ్లెక్స్ ఇండియా వచ్చే ఏడాది కాలంలో దేశంలో కొత్తగా 80 స్టోర్లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ఎండి ఆనంద్ నిచాని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన కొత్త ఎర్గో ట్రై ఎలక్ట్రిక్ బెడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బెడ్ ధర రూ.3 లక్షలుగా తెలిపారు. ప్రస్తుతం దేశంలోని 29 నగరాల్లో తమకు 86 అవుట్‌లెట్‌లు ఉన్నాయని తెలిపారు. ఏడాదిలో రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాలు సహా ఇతర ప్రాంతాల్లో ఫ్రాంచైజీలకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.

# అడవి బిడ్డల అక్షరయాత్రకు నాందీగీతం

అక్షర జ్ఞానానికి ఆమడదూరంలోనే ఉండిపోయిన ఆదివాసులు అందలం ఎక్కేందుకు తొవ్వ దొరికింది. విజ్ఞానసముపార్జన దిశగా మరింత వేగంగా అడుగులు వేసేందుకు మార్గం సుగమమైంది. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కేంద్రీయ గిరిజన వర్సిటీ ఏర్పాటుకు భారత ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారక్క పేరిట ములుగు జిల్లాలో ఈ జాతీయస్థాయి విశ్వవిద్యాలయాన్ని కేంద్రం నెలకొల్పనున్నది.గిరిజన వర్సిటీకి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లోని ఉభయసభల్లో పాస్ అవగా, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన బిల్లును తొలుత లోక్‌సభలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రవేశపెట్టారు. ఈ యూని వర్సిటీ పేరును కేంద్ర విశ్వవిద్యాలయాల జాబితాలో చేర్చుతూ ఇప్పటిదాకా ఉన్న చట్టానికి సవరణ చేయాలని ప్రతిపాదించారు. 2009 సెంట్రల్ యూనివర్సిటీల చట్టాన్ని సవరించి సమ్మక్క-సారక్క విశ్వవిద్యాలయాన్ని అందులో చేర్చనున్నట్టు బిల్లులో పేర్కొన్నారు.



ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ వేరుపడ్డ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం పేరు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014. ఆ చట్టంలో పొందుపర్చిన హామీల్లో ఉభయ రాష్ట్రాల్లో గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు అంశం ఒకటి. ఆ చట్టాన్ని అనుసరించి కేంద్ర సర్కారు.. ఏపీలో 2019లోనే గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పింది. ఇటు తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు అంశాన్ని మాత్రం నిర్లక్ష్యం చేసింది.రాష్ట్రంలో ఇప్పటికే కొనసాగుతున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) స్థాయిలో సమ్మక్క-సారక్క యూనివర్సిటీని నెలకొల్పేలా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినప్పటికీ కేంద్రం ఇన్నేండ్లు తాత్సారం చేస్తూ వచ్చింది. భావితరాలను దృష్టిలో ఉంచుకొని బీఆర్‌ఎస్ సర్కారు ప్రణాళికలు రూపొందించగా.. గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పేందుకు అవసరమైన ఏర్పాట్లు, డీపీఆర్ రూపొందించే బాధ్యతను కేంద్రం హెచ్‌సీయూకు అప్పగించింది. విద్యార్థులు, ఉపన్యాసకుల నిష్పత్తి, భవనాల నిర్మాణం, మౌలిక వసతులు తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న హెచ్‌సీయూ మొత్తం రూ.1200 కోట్ల అంచనాలతో నివేదికను కేంద్రానికి సమర్పించింది. ములుగు జిల్లా జాకారంలోని యువజన శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ తాత్కాలిక తరగతులు ప్రారంభించేందుకు అనుకూలంగా ఉన్నదని తెలిపింది. అలా 2019లోనే తరగతులు ప్రారంభమవుతాయని గిరిజన సంక్షేమ యంత్రాంగం భావించినప్పటికీ వివిధ కారణాల దృష్ట్యా వాయిదా పడుతూ వచ్చింది. సాంకేతిక కారణాల నేపథ్యంలో కేటాయించిన నిధుల బదిలీ, సదరు భూములకు పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం జరిగింది.సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. ముఖ్యంగా స్థానిక ప్రభుత్వంగానే కాక, పార్టీపరంగా బీఆర్‌ఎస్ చేసిన అలుపెరుగని పోరాటం మరువలేనిది. ములుగు జిల్లా జాకారం గట్టమ్మ ఆలయ సమీపంలో 335.04 ఎకరాల భూములను వర్సిటీ కోసం కేటాయించిన ఫైళ్లను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రానికి పంపడమేకాక అనేకసార్లు విజ్ఞప్తి చేశారు కూడా. ప్రధాని మోదీకి స్వయంగా వినతిపత్రం ఇచ్చారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి రెడ్డి సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని అధికారుల బృందం ములుగు గట్టమ్మ ప్రాంతంలో భూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది.కేంద్ర బృందంతో మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమావేశమై చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండాకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ తరఫున విన్నపాలు అందాయి. గిరిజన పరిశోధన సంస్థ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి వివిధ పరిశోధన సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లోనూ రాష్ట్ర మంత్రులు వర్సిటీ ఆకాంక్ష గురించి వినిపించారు. గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, వామపక్ష పార్టీల నేతల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించిన సందర్భాలూ ఉన్నాయి. విద్యార్థులు పీఎం మోదీ పేరుతో పోస్ట్ కార్డులు పంపారు. హెచ్‌సీయూ స్థాయిలో రెండు దశల్లో నెలకొల్పనున్న ఈ వర్సిటీ కోసం కేంద్ర ప్రభుత్వం రానున్న ఏడేండ్ల కాలంలో మొత్తం రూ.889.07 కోట్లను వెచ్చించనున్నది. దశాబ్ది కాలంగా ఎదురుచూస్తున్న గిరిజన విశ్వవిద్యాలయం ఎట్టకేలకు సాకారమవుతున్న దరిమిలా తమ జాతిలో విద్యా విప్లవం రానున్నదన్న ఆనందోత్సాహాలు అడవి బిడ్డల్లో కనిపిస్తున్నాయి.రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టుగానే స్థానిక కోటా కింద కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేయడం.. గిరిజన బిడ్డలకు కలిసొచ్చే అంశమే. ఆదివాసీ గిరిజన కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, కట్టుబొట్టు, ఆచార వ్యవహారాలు, జీవనశైలి, ఆదివాసుల చరిత్రపై లోతైన పరిశోధనలకు ఈ యూనివర్సిటీ వేదిక కానున్నది. అయితే, ఆధునిక కోర్సులతోపాటు గిరిజన ఆచారాల కేంద్రీకృత విద్య, పరిశోధనలను ప్రోత్సహించేలా పలు ప్రత్యేక కోర్సులు నిర్వహించనున్న ఈ వర్సిటీలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని అనుసరిస్తామని చెప్తున్న కేంద్రం ఆదివాసీలు, గిరిజన యువతకు ప్రత్యేక కోటాలో ప్రవేశాలు కల్పించే విషయంలో సుముఖంగా లేకపోవడం ఆ తెగల్లో నైరాశ్యం నింపే ముచ్చటే.

# పెన్షనర్లకు కేంద్ర సర్కారు ధోకా

దేశ పురోభివృద్ధిలో కార్మికుల భాగస్వామ్యం గణనీయంగా ఉంటుంది. కార్మికుల శ్రమ ఫలితంగా మన దేశం పారిశ్రామిక ప్రగతి ఎంతగా సాధించిందో చూస్తూనే ఉన్నాం. కానీ, కార్మికుల కష్టానికి తగ్గ ప్రతిఫలం వారికి దక్కడం లేదు. అందుకు భిన్నంగా వారి భవిష్యత్తు ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలు లోపభూయిష్టంగా తయారయ్యాయి. కాలానుగుణంగా వాటిని మెరుగుపరచకపోవడంతో అవి వారి జీవిత చరమాంకంలో కనీస అవసరాలు తీర్చలేకపోతున్నాయి. పీఎఫ్ పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం అరకొరగా పైసలు విదుల్చుతున్న సంగతి విదితమే. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్‌దారుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరే ఇందుకు ప్రధాన కారణం.1952 నవంబర్ 1 నుంచి కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1971 మార్చి 1న అప్పటి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయీస్ ఫ్యామిలీ పింఛన్ పథకాన్ని తీసుకువచ్చింది. పదవీ విరమణ అనంతరం ఉద్యోగి తన శేష జీవితాన్ని సౌకర్యవంతంగా గడిపేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దింది. ఉద్యోగి బేసిక్ వేతనం, డీఏతో కలిపిన మొత్తానికి 2.32 శాతం కాంట్రిబ్యూషన్ మినహాయించి ఈ పథకానికి జమ చేస్తుంది. దానికి ప్రభుత్వ వాటాగా 1.16 శాతం జమచేస్తుంది. 1995 నవంబర్ 16న మరింత వెసులుబాటు కల్పిస్తూ దాని స్థానంలో ఈపీఎస్-95 పథకాన్ని తీసుకువచ్చింది. దీనిలో కాంట్రిబ్యూషన్‌ను 2.32 శాతం నుంచి 8.33 శాతానికి పెంచింది. ప్రభుత్వ వాటా గతంలో మాదిరిగా 1.16 శాతం మాత్రమే ఉండటం గమనార్హం.



ప్రభుత్వం చెల్లించే వాటాను 1.16 శాతం నుంచి 8.33 శాతానికి పెంచాలని 2013లో కోషియారి కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. తద్వారా డీఏతో కలిపి కనీస పింఛను రూ.3 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి అందులో సూచించింది. ఆ నివేదికను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను పదవీ విరమణ పొందిన ఉద్యోగులు భరించలేకపోతున్నారు. నేటికీ కనీస పింఛన్ రూ.1000, గరిష్ఠంగా రూ.3000 అందుతున్నది. 1971-75 మధ్యకాలంలో సర్వీసులో ఉన్న ఉద్యోగులను పెన్షనబుల్ సర్వీసుగా పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల వారికి భారీగా నష్టం జరుగుతున్నది.ఫ్యామిలీ పింఛన్ స్కీం మూలధనం రూ.8419.54 కోట్లు. దీన్ని ప్రాథమిక మూలధనంగా ఈపీఎస్-95లోకి తీసుకువచ్చింది. పింఛన్‌కు అర్హత లేనివారికి వారి కాంట్రిబ్యూషన్‌కు కొంత వడ్డీ కలిపి చెల్లిస్తున్నది. తద్వారా మూలధనం 93 రెట్లు వృద్ధి సాధించి 2023 మార్చి 31నాటికి రూ.7,80,308.93 కోట్లుగా ఉన్నది. కార్మికులు చెల్లించిన కాంట్రిబ్యూషన్ మీద వచ్చిన చక్రవడ్డీలో 60 శాతం మాత్రమే పింఛన్లు, పింఛన్ అర్హతలేని వారికి చెల్లించే మొత్తం కింద వినియోగిస్తుండటం దీనికి ముఖ్య కారణం. అంటే కార్మికులు చెల్లించిన కాంట్రిబ్యూషన్ ఈపీఎఫ్‌వో దగ్గర అలాగే ఉన్నది.2023 మార్చి 31నాటికి ఉద్యోగస్థులు చెల్లించిన కాంట్రిబ్యూషన్ రూ.4,87,066.16 కోట్లు (87.18 శాతం). ప్రభుత్వం చెల్లించిన వాటా రూ.68,350.63 (12.20 శాతం) కోట్లు. ఇతర ఆదాయం రూ.3,297.24 కోట్లు (0.62 శాతం). 1995 నవంబర్ 16 నుంచి 2023 మార్చి 31 వరకు చెల్లింపుల మీద వచ్చిన చక్రవడ్డీ ఎంప్లాయీస్ కాంట్రిబ్యూషన్ మీద రూ.3,77,186.39 కోట్లు (87.18 శాతం). గవర్నమెంటు కాంట్రిబ్యూషన్ మీద రూ.52,783.60 కోట్లు (12.20 శాతం). ఇతరత్రా వచ్చిన ఆదాయం మీద రూ.2,682.44 కోట్లు (0.62 శాతం). మొత్తం రూ.4,32,652.43 కోట్లు.పింఛన్ చెల్లింపులు రూ.1,37,028.30 కోట్లు. పింఛన్ అర్హత లేని వారికి చెల్లించిన మొత్తం రూ.88,038.33 కోట్లు. మొత్తం చెల్లింపులు 2,25,066.63 కోట్లు, ఇది రూ.3,77,186.39 కోట్లలో (ఎంపాయిస్ కాంట్రిబ్యూషన్ మీద వచ్చిన వడ్డీ) 59.67 శాతం మాత్రమే. మిగిలిన 1,52,119.76 కోట్లు (40.33 శాతం) మూలధనంలో కలిపారు.నేషనల్ పెన్షన్ స్కీం 2004 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ స్కీంలో నెలకు రూ.15,000 లెక్క కాంట్రిబ్యూషన్ 35 ఏండ్ల పాటు కడితే రూ.63,00,000 అవుతుంది. 35 ఏండ్లకు సంవత్సరానికి 10 శాతం వడ్డీ కలిపితే చక్రవడ్డీతో సహా రూ.5,74,24.151 అవుతుంది.ఈ మొత్తానికి ఏటా 6 శాతం చొప్పున వడ్డీకి బ్యాంకులో జమ చేస్తే నెలకు రూ.2,87,121 వస్తుంది. రూ.5,74,24, 151 కాంట్రిబ్యూషన్ కట్టినవారికి చెందుతుంది. ఈపీఎస్-95 ప్రస్తుత సీలింగ్ రూ.15,000 అంటే నెలవారీ కాంట్రిబ్యూషన్ రూ.1,250 ఇది రూ.15 వేలలో 12వ వంతు. ఈ విధంగా 35 ఏండ్లు పీఎఫ్‌కు చెల్లిస్తే రూ.5,25,000 అవుతుంది. దీనికి కూడా ఏడాదికి 10 శాతం వడ్డీ కలిపితే చక్రవడ్డీతో సహా రూ.47,85,346 అవుతుంది. ఈ మొత్తం పీఎఫ్‌కు చేరుతుంది. కాంట్రిబ్యూషన్ కట్టినవారికి కేవలం రూ.7,929 నెలకు పింఛన్ వస్తుంది. (15,000/70%శ%37 (35o2). ఎన్‌పీఎస్ ప్రకారం నెలకు రూ.23,927 పింఛన్ కింద రావాలి (2,87,121/12) కానీ, రాదు.1995 నవంబర్ 16 నాడు ఈపీఎస్-95 పింఛన్ ప్రవేశపెట్టినప్పుడు వృద్ధుల పింఛన్ నెలకు 75 రూపాయలు ఉండేది. ఇది 2004లో రూ.200 అయ్యింది. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత 5 రెట్లు పెరిగి రూ.1000 అయింది. తదుపరి 2018లో 2 రెట్లు పెరిగి 2,016 అయింది. అంటే 75 రెట్లు పెరిగింది. 75,58,913 పింఛన్‌దారులకు గాను 2022-23లో రూ.14,444.60 కోట్లు చెల్లించారు. అంటే సగటున నెలకు 1,592 మాత్రమే చెల్లించారు. ప్రస్తుత ఉద్యోగస్థుల పింఛన్ విధానంలో ఈపీఎస్-95 పథకానికి ఎన్‌పీఎస్ పింఛన్‌కు ఉన్న తారతమ్యం ఇది. పింఛన్ లెక్కించే విధానంలో ఈపీఎస్-95 కింద పనిచేసి రిటైరైన పబ్లిక్ సెక్టారు, ప్రైవేటు సెక్టారు ఉద్యోగులకు, ప్రభుత్వరంగంలో రిటైరైన ఉద్యోగులకు ఇంత తేడా ఎందుకు ఉండాలి? దేశాభివృద్ధిలో వీరిరువురికి సమాన ప్రాతినిధ్యం ఉన్నది. అలాంటప్పుడు ఈ వివక్ష ఎందుకు ఉండాలి? అనడిగితే వీటికి సమాధానం ఉండదు.దేశంలో కనీస పింఛన్ పెంపు కోసం నిరీక్షిస్తూ 70 ఏండ్లు ఆపైబడిన వారు, వృద్ధులు, హయ్యర్ ఆప్షన్‌కు నోచుకోనివారు 80 శాతం మంది ఉన్నారు. వారి కనీస పింఛన్ 7500, డీఏతో కలిపి ఇవ్వవలసినదిగా దాదాపు ఆరేండ్లుగా ప్రభుత్వానికి నిరసనల ద్వారా తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఈపీఎస్-95 పథకాన్ని సమూలంగా సరిదిద్దాలి. లేకుంటే రాజ్యాంగ విలువలను సంరక్షించే విధంగా న్యాయవ్యవస్థ కలుగజేసుకోవాలి. ప్రాథమిక హక్కులకు భంగం లేకుండా సంఘంలో గౌరవప్రదంగా జీవించడానికి వారికి సాంఘిక భద్రత, ఆర్థిక భద్రత కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# రోడ్డు ప్రమాదం : 2 కార్లు ధ్వంసం : ఒకరు మృతి



**హనుమాన్ జంక్షన్ (కృష్ణా) :**

కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఎక్కి మరో కారును ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడు వద్ద 16వ నంబరు జాతీయ రహదారిపై జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రగాయాలపాలయ్యారు. వీరవల్లి పోలీసుల వివరాల మేరకు%ౌా% హైదరాబాద్ నుంచి కొవ్వూరు వైపు వెళుతున్న కారు బాపులపాడు మండలం కోడూరుపాడు వద్ద అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను దాటి దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కేరళకు చెందిన థామస్ (60) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. రెండు కార్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న వీరవల్లి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చంచల్ గూడా జైలుకు పల్లవి ప్రశాంత్..14 రోజుల రిమాండ్

హైదరాబాద్ : ప్రముఖ రియాల్టీ షో బిగ్బాస్ సీజన్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్ సహా అతని సోదరుడు మహావీర్‌ను అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిద్దరికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. షోలో విజేతగా నిలిచిన అనంతరం బయట హంగామా చేయడం, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం, పోలీసుల అదేశాలు బేఖాతరు చేయడంపై జూబ్లీహిల్స్ పోలీసులు మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు. బుధవారం రోజున గజ్వేల్ మండలం కొల్గూర్లో పల్లవి ప్రశాంత్‌ను అరెస్టు చేశారు. అతనితో పాటుగా కేసులో ఏ2గా ఉన్న అతని సోదరుడిని సైతం అరెస్ట్ చేసి నగరానికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఇద్దరికి 14రోజుల రిమాండ్ విధించింది. ఇద్దరిని జూబ్లీ హిల్స్ పోలీసులు చంచల్ గూడా జైలుకి తరలించారు. ఈ కేసులో మరి నిందితుడు వినోద్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆ దగ్గు మందులపై నిషేధం : సిడిఎస్‌సిఒ నిర్ణయం

**న్యూఢిల్లీ :**

నాలుగేళ్లలోపు వయసున్న పిల్లలకు ఒక జలుబు, దగ్గు నిరోధక ఔషధ మిశ్రమాన్ని వాడటాన్ని నిషేధిస్తూ భారత డ్రగ్ కంట్రోలర్ అయిన సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం గాంబియా, ఉజ్బెకిస్తాన్‌లలో చాలా మంది పిల్లలు భారత దగ్గు మందు వాడిన కారణంగా ప్రాణాలు కోల్పోయారని ఆరోపణలు వచ్చాయి. ఈ దగ్గు మందులు భారత్‌లో తయారై, అక్కడికి ఎగుమతి అయ్యాయి. మన దేశంలో కూడా 2019 నుంచి 2020 మధ్య 12 మంది పిల్లలు దగ్గు మందు కారణంగా ప్రాణాలు కోల్పోయారనే ఆరోపణలు వచ్చాయి. వీటిని తయారు చేసిన కంపెనీలు మాత్రం ఆరోపణలను కొట్టిపడేశాయి. ఇవి సురక్షితమైనవేనని, వీటి తయారీలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని చెప్పాయి. నిషేధించిన డ్రగ్ కాంబినేషన్‌లో క్లోర్ఫెనిరామైన్ మేలియేట్, ఫినైలెఫ్రిన్ ఔషధాలు ఉన్నాయని రాయిటర్స్ వార్తాసంస్థ తెలిపింది. దీనిని 2015లో ఆమోదించారు. ఈ కాంబినేషన్‌ను దగ్గు సిరప్‌లలో, సాధారణ జలుబు చికిత్స కోసం వాడే ట్యాబ్లెట్లలో వినియోగిస్తారు. ఈ కాంబినేషన్‌ను నిషేధిస్తూ ఈ నెల 18న జారీ చేసిన ఉత్తర్వును 20న బహిరంగపరిచారు. దీంతో మందుల తయారీ కంపెనీలు ఈ కొత్త ఆదేశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ కాంబినేషన్ ఉన్న దగ్గు మందులని అమ్మాలనుకుంటే నాలుగేళ్లలోపు పిల్లలకు వీటిని వాడకూడదని హెచ్చరించే లేబుల్‌ని తప్పనిసరిగా పెట్టాలి.



## డబ్ల్యుహెచ్ఒ హెచ్చరికలతో పెరిగిన పర్యవేక్షణ

గాంబియాలో 66 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారని తెలిసి, భారత్‌లో తయారవుతున్న దగ్గు మందులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) అంతర్జాతీయంగా హెచ్చరిక జారీ చేయడంతో, దగ్గు మందులపై పర్యవేక్షణ పెరిగింది. దగ్గు మందులో డైఇథలీన్ గ్లైకాల్, విషపూరిత ఆల్కహాల్‌గా భావించే డ్రగ్ ఇథలీన్ గ్లైకాల్ పరిమితికి మించిన మోతాదులో ఉన్నాయని లేబొరేటరీ విశ్లేషణలో బయటపడింది. తర్వాత ఇలాంటి మరణాలే ఉజ్బెకిస్తాన్‌లోనూ చోటుచేసుకున్నాయి. భారత్‌లో తయారైన దగ్గు మందు కారణంగా 2022 నాటికి 18 మంది పిల్లలు మరణించారని ఉజ్బెకిస్తాన్ ఆరోగ్య శాఖ ఆరోపించింది. భారత్‌లోని జమ్మూ ప్రాంతంలో కూడా 2019లో కొందరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. రెండేళ్ల వయసు నుంచి ఆరేళ్ల వయసులోపు పిల్లలు 12 మంది దగ్గు మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. దీనిపై సిడిఎస్‌సిఒ స్పందిస్తూ ఇది అరుదైన ఘటనగా పేర్కొంది. గాంబియాలోని పిల్లల మరణాలతో సంబంధమున్న నాలుగు దగ్గు మందులు కూడా క్లియరెన్స్ పరీక్షల్లో నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని సిడిఎస్‌సిఒ చెప్పుకొచ్చింది. అయితే,ఈ వాదనతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏకీభవించలేదు. అనంతరం ఉజ్బెకిస్తాన్‌లోని పిల్లల మరణాలకు కారణమైందనే ఆరోపణలు ఎదుర్కొన్న భారతీయ మందుల తయారీ కంపెనీ లైసెన్స్‌ను రద్దు చేసింది. అలానే మందుల తయారీ ప్రక్రియపై లోతైన పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టారు. భారత్‌లోని మందుల తయారీ కంపెనీలన్నీ, ఇతర దేశాలకు దగ్గు మందు ఎగుమతులు చేసే మందు నిర్దేశిత పరీక్షలు చేయించడాన్ని తప్పనిసరి చేస్తూ జూన్‌లో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# లెక్కలను మచ్చిక చేసే మాస్టారు

ఇష్టపడి చేస్తే లెక్కలంత సులభమైన పాఠ్యాంశం మరొకటి లేదని అంటున్నారు డాక్టర్ రంభ రజనీకాంత్. విద్యార్థుల్లో గణితంపై భయాన్ని ఆయన గుర్తించి దానిని పారదోలటానికి తన వంతు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మున్సిపాలిటీ పరిధిలోని బంగారమ్మ పేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా ఉన్నారు. డాక్టర్ రజనీకాంత్ గత 23 సంవత్సరాలుగా గణితంలో సులువైన పద్ధతులు వివరిస్తూ, ఎందరో విద్యార్థుల ఉన్నతికి పునాది వేశారు. గణిత క్లబ్, గ్రంథాలయం వంటివి నిర్వహిస్తూ విజ్ఞాన వ్యాప్తికి పాటు పడుతున్నారు. ఆంధ్రా-ఒరిస్సా సరిహద్దు ప్రాంతానికి దగ్గరలోని పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది బంగారమ్మ పేట ప్రాథమికోన్నత పాఠశాల. 88 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. ఇక్కడికి వచ్చే విద్యార్థులంతా పేదల పిల్లలే.. చదువులోనూ, అందులోనూ గణితం సబ్జెక్టులో పిల్లలు బాగా వెనుకబడి ఉండటాన్ని రజనీకాంత్ మాస్టారు గుర్తించి తర్ఫీదిచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తున్నారు.




## సులభమైన పద్ధతుల్లో

ప్రతి రోజూ గణితానికి సంబంధించిన అంశాలు నేర్పించటం, సూత్రాలను బట్టీ తరహాలో కాకుండా అంకెలు, సంజ్ఞల రూపంలో చెప్పించటం, సబ్జెక్టులో వెనుకబడిన విద్యార్థులకు సైతం అర్థమయ్యే రీతిలో స్వేచ్ఛగా భావవ్యక్తీకరణకు అవకాశం ఇస్తున్నారు. కృత్యాల్లో పాల్గొనటం, మాట్లాడటం, చర్చించటం ద్వారా సులభంగా లెక్కలు చేయొచ్చునని ఆచరణ ద్వారా నిరూపిస్తున్నారు. కృత్యాలను



వ్యక్తిగతంగానూ, జట్టు కృత్యంగా చేయిస్తూ మెరుగైన ఫలితాలు చేసిన వారికి బహుమతులు ఇవ్వటం ద్వారా ప్రోత్సహిస్తున్నారు. లెక్కలకు సంబంధించి కూడికలు, గుణింతాలు, తీసివేతలు, భాగహారాలు, ఆరోహణ, అవరోహణ అంశాలు %ౌా% ఇలా ప్రతి ఒక్క దాని గురించి చెప్పించటం వల్ల సులభంగా గుర్తుండేలా చేస్తున్నారు. గణితంలో సూత్రాలు, పీరియాడిక్ టేబుళ్లు వంటి అంశాలపై కృత్య పద్ధతులపై అవగాహన కల్పించటం ఆయన ప్రత్యేకత. తోటి ఉపాధ్యాయులను కూడా ఇదే తరహాలో బోధనకు కృషిచేస్తున్నారు. 2018లో ఆయన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.



2023లోనూ అవార్డుకు ఎంపిక కాగా, జాతీయ అవార్డుకు నామినేషన్ పంపటంతో సున్నితంగా తిరస్కరించారు. సాలూరుకు చెందిన రజనీకాంత్ విద్యాభ్యాసమంతా స్థానికంగానే జరిగింది. ఎమ్మెస్సీ నాగార్జున యూనివర్శిటీలోనూ, బిఈడీ గుంటూరులోనూ పూర్తిచేశారు. 2000లో ఉపాధ్యాయుడిగా సాలూరు మున్సిపాలిటీ పరిధిలోని బంగారమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉద్యోగ బాధ్యతల్లో చేరారు. ఆ తర్వాత ప్రధానోపాధ్యాయుడిగా అదే పాఠశాలలో ఉద్యోగోన్నతి పొందారు.పిల్లల్లో భయాన్ని పోగొడుతూ పిల్లల్లో గణితం పట్ల నెలకొన్న తెలియని భయాన్ని పోగొట్టేందుకు ఆయన తనవంతుగా కృషి చేస్తున్నారు. గణితంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచడానికి గణితశాస్త్ర కోవిదుడు శ్రీనివాస రామానుజన్ పేరున 2001లో గణిత క్లబ్‌ను స్థాపించారు. ఈ క్లబ్ సేవలు ఉత్తరాంధ్ర స్థాయిలో విస్తరించటం వెనుక ఆయన మిత్రులు ఎంవి గౌరీశంకర్, కె.విశ్వనాథ శాస్త్రి, బి.వీరభద్రరావు, ఎన్.అశోక్‌కుమార్ తదితరులు వెన్నంటి ఉండి తోడ్పాటు అందిస్తున్నారు. ఇప్పటివరకూ లక్షమందికిపైగా విద్యార్థులు ఈ క్లబ్ ద్వారా నిర్వహించిన టాలెంట్ టెస్టుల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశలోనే గణితంపై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చుననే అవగాహన కల్పిస్తూ క్లబ్ సేవలను కొనసాగిస్తున్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. రామానుజన్‌మేథ్స్‌క్లబ్‌ఆర్గ్ అనే వెబ్‌సైట్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

## సొంత డబ్బుతో గ్రంథాలయం

రజనీకాంత్ ప్రతినెలా రూ.12 వేలు చొప్పున వెచ్చించి, పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం గణిత గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. గణిత పుస్తకాలు, మేగజైన్లు, దినపత్రికలు, పోటీపరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్స్‌ను అందుబాటులో ఉంచారు. గణితంతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

## సామాజిక సేవల్లోనూ ముందంజ

పట్టణానికి దూరంగా ఉన్న ఈ పాఠశాలకు విద్యార్థుల రాకపోకల కోసం ఏడేళ్లుగా రెండు ఆటోలు ఏర్పాటు చేశారు. వాటికి ప్రతినెలా రూ.6000 వరకూ చెల్లిస్తున్నారు. రజనీకాంత్ సామాజిక సేవలను గుర్తించిన గత కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ స్వయంగా పాఠశాలకు వచ్చి సన్మానించి మరీ వెళ్లారు.

# పదో రోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

### పాతపట్నం ఎమ్మెల్యే కారు అడ్డగింత

### వివిధ రూపాల్లో నిరసనలు

**యంత్రాంగం :**

కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి పదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి కారును కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అడ్డుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తన వద్దకు వచ్చి చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు. కారు దిగి వస్తే చెప్తామని అంగన్‌వాడీలు బదులిచ్చారు. దీంతో, వారిని పక్కకు నెట్టేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్‌వాడీల వద్దకు ఎమ్మెల్యే వచ్చి మాట్లాడారు. సమస్యలను సిఎం పరిష్కరిస్తారని, అందుకు కొంతసమయం ఇవ్వాలని, సమ్మెను విరమించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని అంగన్‌వాడీలు తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే తన కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. శ్రీకాకుళంలోని అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాల్సి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం సరికాదన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ఏళ్ల తరబడి సేవలందిస్తోన్న కనీస వేతనాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. బూర్జలో నాగావళి నదిలో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో అంగన్‌వాడీల పోరాటానికి మద్దతుగా పలువురు తల్లులు తమ పిల్లలతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. చిన్నారులంతా 'జగన్ మామయ్యా%ౌా% మా టీచర్ల జీతాలు పెంచండి'.. వారు సెంటర్‌కు వస్తేనే మేము కూడా సెంటర్‌కు వస్తాం..' అంటూ పలకలపై రాసి నిరసన శిబిరంలో ప్రదర్శించారు. విశాఖలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పదో నెంబర్ ఆకారంలో నిల్చొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అల్లూరి జిల్లా రంపచోడవరంలోని సమ్మె శిబిరంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలపై చర్చలకు పిలిచి ఏ ఒక్క డిమాండ్‌నూ నెరవేర్చలేదన్నారు. విధిలేని పరిస్థితుల్లోనే సమ్మె కొనసాగించాల్సి వస్తోందని తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# గెట్ రెడీ అంటోన్న కల్యాణ్‌రామ్.. డెవిల్ నయా అప్‌డేట్

నందమూరి కల్యాణ్‌రామ్ నటిస్తోన్న తాజా చిత్రం డెవిల్. పాన్ ఇండియా కథతో వస్తున్న ఈ చిత్రానికి నవీన్ మేడారం దర్శకత్వం వహిస్తున్నాడు. మలయాళ సోయగం సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటికే మాయే చేసి సాంగ్, దూరమే తీరమై మెలోడీ సాంగ్స్ ను లాంఛ్ చేయగా.. మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. మేకర్స్ సెన్సార్ అప్‌డేట్‌ను అందరితో పంచుకున్నారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అజయ్, సత్య, ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్‌తో తెరకెక్కుతున్న డెవిల్ ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ వీడియోలు ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ మూవీకి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# బ్యాకెన్ అందాలతో మతులు పోగొడుతున్న తన్వీ షిండే..



# అతన్ని మరిచిపోవడానికి చాలా టైమ్ పట్టింది.. తాప్సీ బ్రేకప్ స్టోరీ

తెలుగు సినిమాలతోనే ఇండస్ట్రీకి అడుగుపెట్టిన తాప్సీ.. ఇప్పుడు బాలీవుడ్‌లో సెటిల్ అయిపోయింది. అక్కడే వరుస సినిమాలతో బిజీబిజీగా గడిపేస్తోంది. ఒకవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూనే.. మరోవైపు స్టార్ హీరోల సినిమాల్లోనూ మెరుస్తోంది. తాజాగా బాలీవుడ్ బాద్‌షా షారుక్‌ఖాన్‌తో ఆమె నటించిన డంకీ సినిమా విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగానే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ తన లవ్, బ్రేకప్ స్టోరీని బయటపెట్టింది. తాప్సీ తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలో తొలిసారిగా ప్రేమలో పడిందట. హైస్కూల్‌లో తన సీనియర్, 10వ తరగతి స్టూడెంట్‌ను చూసి ఇష్టపడిందట. మొదట్లో తాప్సీని చూసి ఆ అబ్బాయి కూడా ఇంట్రెస్ట్ చూపించాడు. కానీ చదువు పాడైపోతుందని భావించిన ఆ విద్యార్థి.. తాప్సీని దూరం పెట్టాడు. అంతేకాదు.. ఇలాంటివి వదిలేసి చదువుపై శ్రద్ధ పెట్టమని ఉచిత సలహా కూడా ఇచ్చాడంట. తాజాగా ఈ విషయాన్ని తాప్సీ బయటపెట్టింది. తాను ఇష్టపడ్డ అబ్బాయి అలా మాట్లాడటంతో చాలా బాధపడ్డానని తాప్సీ చెప్పింది. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా టైమ్ పట్టిందని తన బ్రేకప్ స్టోరీని వివరించింది.



# ప్రశాంత్‌నీల్‌కు నేనే కాల్ చేశా.. సలార్ ఛాన్స్‌పై జగపతిబాబు

టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి వచ్చిన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ .సలార్ రెండు పార్టులుగా వస్తోండగా.. నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. కేజీఎఫ్ ఫ్రాంచైజీ లాంటి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ హిట్టందించిన ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. వాటికి ఏ మాత్రం తగ్గకుండా మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. కాగా ఇందులో టాలీవుడ్ యాక్టర్ జగపతి బాబు రాజమన్నార్ పాత్రలో నటించాడని తెలిసిందే.

# మహేష్‌తో శ్రీలీల డ్యూయెట్..

తెలుగు తారాపథంలోకి ఒక్కసారిగా దూసుకొచ్చింది అందాల భామ శ్రీలీల. అనతికాలంలోనే మంచి స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఓవైపు వైద్య విద్యను అభ్యసిస్తూనే మరోవైపు సినీ రంగంలో రాణిస్తున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'గుంటూరు కారం' చిత్రంలో మహేష్‌బాబుతో జోడీ కట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం నుంచి మహేష్‌బాబు-శ్రీలీలపై ఓ డ్యూయెట్ సాంగ్‌ను తెరకెక్కించబోతున్నారు. అయితే ఈ పాట షూటింగ్ కోసం శ్రీలీల ఎంబీబీఎస్ సెమిస్టర్ ఎగ్జామ్స్‌ను వదులుకుందట. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో తన వల్ల షూటింగ్‌కు ఇబ్బందులు ఎదురు కావొద్దనే ఉద్దేశ్యంతో శ్రీలీల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తొలుత షూటింగ్‌కు విరామమిచ్చి పరీక్షలకు హాజరు కావాలని భావించినా.. ఆ తర్వాత సినిమా కోసం తన మనసు మార్చుకున్నట్లు తెలిసింది. ఈ పాటతో 'గుంటూరు కారం' షూటింగ్ పూర్తికానుంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# సస్పెండ్ చేసిన పార్లమెంటు సభ్యులపై నిషేధం ఎత్తివేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ అండర్ బ్రిడ్జి బస్టాండ్ సెంటర్లో ధర్నా చేసిన సిపిఐ, న్యూడెమోక్రసీ పార్టీలు. ఈనెల 13వ తేదీన పార్లమెంట్లో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని దోషులను శిక్షించాలని సభలో చర్చ కు అనుమతించాలని కోరిన143 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను, నిరవధికంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి బస్టాండ్ సెంటర్లో ఆ పార్టీల నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజాస్వామ్య వ్యతిరేక నియంతృత్వ విధానాలపై నిరసన తెలియజేశారు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం పార్లమెంట్ సభ్యులపై ఉన్న నిషేధం ఎత్తివేయాలని మొదలైన నినాదాలు చేశారు, ధర్నా చేసిన అనంతరం న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు లు మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఆ రెల్లి కృష్ణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె బాషామియా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్ పి వై ఎల్ జిల్లా నాయకులు హరిబాబు ఎండి యాకూబ్ మస్క సుధీర్ ఇనుముల కృష్ణ సుప్రియ స్వర్ణలత కుమార్ సుద్దాల వీరయ్య లతోపాటు ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణిత శాస్త్ర ప్రాధాన్యత





**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

రామానుజం జన్మ దినాన్ని పురస్కరించుకుని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ అదిలా బాద్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో అదిలాబాద్ జిల్లా విద్య శాఖ అధికారి గౌరవ ప్రణీత మేడం గారు పాల్గొని విద్యార్థులకు గణిత శాస్త్ర ఉపయోగాలు నిత్య జీవితంలో గణిత శాస్త్ర ప్రాధాన్యతను తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు గణేష్, రవికాంత్ రెడ్డి, శకుంతల, బోధనేతర సిబ్బంది స్వప్న, రుతిక,వీణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠతాత్మకంగా నిర్వహిస్తున్న క్రైస్తవుల క్రిస్టమస్ సెలబ్రేషన్ అట్టహాసంగా మన ఇచ్చోడ మండల కేంద్రం రాయల్ పంక్షన్ హాల్లో జరిగింది...ముఖ్య అతిధిగా హాజరైన బోథ్ నియోజకవర్గ శాసన సభ్యులు అనిల్ జాదవ్ కేక్ కట్ చేసి బట్టలు పంపిణి చేశారు..సమస్త నియోజకవర్గ ప్రజలకు మాతపెద్దలకు శుభాకాంక్షలు తెలియజేశారు మన అభిమాన నాయకుడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని విధంగా క్రైస్తవుల క్రిస్టమస్ పండుగను మన రాష్ట్రంలో జరుపుకోవడం గర్వంగా ఉందనిశాంతి సమానత్వాలకు నిస్వార్ధ సేవకు ఆదర్శం క్రైస్తవత్వం అని అన్నారు..అన్ని మతాలకు జాతులకు సమన హక్కు అభ్యున్నతిని ఇస్తున్న ఏకాకైక రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రం అని అన్నారు..ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు సోదరిమనులకు క్రిస్టమస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలోబోథ్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు ..



# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## ఆన్లైన్ కొనుగోళ్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలి

## బ్యాంకు ఖాతా వివరాలు పిన్, ఓటిపి,సివివి వివరాలు గోప్యంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, జాతీయ వినియోగదారుల దినోత్సవం - 2023 సందర్భంగా జిల్లా కలెక్టరేట్లోని మొదటి అంతస్తు సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం రోజా రాణి, అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు వివరాలు ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పొద్దని, ఆన్లైన్ షాపింగ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దని ఆయన తెలిపారు. ఈ-కామర్స్ , డిజిటల్ వర్తక శంఖంలో వినియోగదారుల రక్షణ (ఎలక్ట్రానిక్ కామర్స్ ) అనే ఎలక్ట్రానిక్ నెట్వర్క్, ప్రధానంగా జరిగే ఇంటర్నెట్ ద్వారా వస్తువుల కొనుగోలు,సేవ, అమ్మకాలు నిధుల డేటా ప్రసారం చేయడం జరుగుతుందని, వీటిపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనగామ పట్టణంలో త్రాగునీరు సరఫరా, వాటర్ ప్లాంట్ తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థుల కోసం అవసరం అయితే ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలని, వినియోగదారులకు అందించే సేవలలో నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి మోసపోయినట్లు గ్రహించిన యెడల తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వినియోగదారుల సహాయ కేంద్రం వారు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 00333/ 1967 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రజలు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వినియోగదారుల చట్టాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, సాదిక్ అలీ ఫౌండేషన్, సాదిక్ అలీ తదితర జిల్లా అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఏవో వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్,డి ఎం సివిల్ సప్లై ప్రసాద్, లీగల్ మెట్రోలజీ డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఏడి హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, వెల్ఫేర్ అధికారులు జయంతి, డిఎం మార్కెటింగ్ నరేందర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారిని కేఆర్ లత, డీటీలు జి.దేవా, ఈ.శ్రీనివాస్ ,మెప్మా మహిళా సంఘాల ప్రతినిధులు, వినియోగ వినియోగదారుల సహకార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:ం**

ఏఐసీసీ, పీసీసీ, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు. జనగామ జిల్లా బచ్చనపేట మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మా చారి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ల ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతిపత్రం సమర్పించి, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇవాళ దేశ పార్లమెంట్ లో జరిగిన దురదృష్ట సంఘటన 6గురు ఆగంతకులు పర్లమెంట్ లో అలజడి సృష్టించి, భయందోళకు గురి చేస్తే, భద్రత వైఫల్యం గురించి కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని పట్టు బడితే , 146 ఎంపీ లను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. ఇంకా రెండు రోజుల ముందే పర్లమెంట్ సమావేశాలు ము గుంచడం దారుణం అన్నారు , ఎప్పుడు బీజేపీ అధికారం లో ఉన్న పర్లమెంట్ లో ఇలాంటి ఘటనలు సర్వ సాధారణం అయిపోయింది గతంలో కూడా ఉగ్రవాదులు పర్లమెంట్ లో చొరబడి 11మంది ని పొట్టన పెట్టుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళ అధ్యక్షురాలు బొమ్మర్ల వేణు వందన, జిల్లా ఓబీసీ వైస్ చెర్మన్ చెరుకూరి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ దిడ్డిగా రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఈ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య, సందేలా రాము, వల్లాల సత్యనారాయణ, బోడ బట్ల ఐలెయ్య,నిల మల్లేష్, రాగిరి సత్తాయ్య, సిరిపాటి రామదాసు, ఎల్లారెడ్డి , రామకృష్ణ, ఎండి యూసుఫ్ , బొమ్మేనా రాజయ్య, ఎండి ఆశం, అఖిల్ మాల, దండగుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల గెలుపు- వెంకన్న మొక్కు

## -సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్- ఖమ్మం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గము నుండి తుమ్మల నాగేశ్వరరావు గెలుపొందాలని గెలిచిన వెంటనే తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని కి తన తలనీలాలు ఇస్తానని మొక్కిన సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్ శుక్రవారం తిరుపతి వెళ్ళి మొక్కును చెల్లించుకొన్నారు. తుమ్మల నామినేషన్ వేసిన దెగ్గర నుండి ఎన్నికల ఓట్ల లెక్కింపు వరకు తుమ్మల ఎన్నికల కార్యాలయం బాధ్యత లు నిర్వహించారు. లోడిగ వెంకన్న కూసుమంచి మండలం గట్టుసింగారం మాజీ సర్పంచ్ అఖిలభారత యాదవసంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు. పాలేరు అభివృద్ధి లో తుమ్మల పాత్ర ఎంతో కీలకమని తిరిగి తుమ్మల పాలేరు లో గెలిచి సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాల కు సాగునీటి తో పాటు గోదావరి జలాలతో పాలేరు ప్రజల పాదాలు కడగాలని తన వ్యాసరచనలతో ప్రజల్లోకి పత్రికలు సోషల్ మీడియాలోబలంగా తీసుకెళ్లి ఇది పాలేరులో తుమ్మల గెలుపుతోటే సాద్యమని అనేక మాద్యమాల ద్వారా వెంకన్న తెలియజేశారు. దురదృష్టవశాత్తు కేసీఆర్ పాలేరు లో పోటీ చేసే అవకాశం తుమ్మలకు ఇవ్వక పోయేసరికి పాలేరు ప్రజలకు తుమ్మలకు కేసీఆర్ అన్యాయం చేశారని తన గళం కలంతో వినిపించారు. తుమ్మలకు అన్యాయం జరిగింది అని అభివృద్ధి ప్రదాత గా ఖమ్మం జిల్లా కు అవమానం జరిగింది అని ఖమ్మం జిల్లా ప్రజలు తుమ్మలకు అండగా ఉండి జిల్లా అభివృద్ధికొరకు కాంగ్రెస్ లో చేరి తన చిరకాల ఆకాంక్ష సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతు మొహం లో చిరునవ్వు లు చూసి తాను ఆనందంగా రాజకీయ జీవితం ముంగించాలని దీనికి సరైన వేదిక కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మార్గమని తన వ్యాసాలతో పత్రికల్లో ఎడిటోరియల్ కథనాలను వ్రాసి ప్రజలను చైతన్య వంతం చేశారు. ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా తుమ్మల కాంగ్రెస్ పార్టీ లో చేరినప్పటికి పాలేరులో పోటీ చేసే అవకాశం



రాలేదు. రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఖమ్మంలో పోటీచేయుటకు కాంగ్రెస్ ఆధినాయకత్వం నిర్ణయం తీసుకోవడం వెంకన్నను ఒకింత నిరాషకు బాదకు గురిచేసినప్పటికి పార్టీ నిర్ణయంనకు కట్టుబడి తుమ్మల వెంటే నేనంటూ వెంకన్న తుమ్మల విజయానికి ఖమ్మంలో కృషి చేశారు. ఖమ్మం నియోజకవర్గ యాదవుల మద్దతు కూడగొట్టి యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహించి తుమ్మలకు అండగా ఉన్నారు. పాలేరు లో తుమ్మల ఓటమి దెగ్గర నుండి ఖమ్మంలో గెలిచేవరు తుమ్మల వెంటేఉండి తుమ్మల విశ్వాసపాత్రుడైన వెంకన్నయాదవ్ తుమ్మల విజయం తో తిరుమల వెళ్ళి వేంకటేశ్వరునుకి మొక్కుచెల్లించు కోవడం విశేషం. పాలేరు ఖమ్మం మిత్రులు పార్టీ శ్రేణులు ప్రజలు వెంకన్నను అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి మన్ననలు పొందాలి

## -బిపిఎల్ కేటగిరీ వారికి రాయితీ విధానంలో సేవలందించాలి

## -ఖమ్మం నగరంలో నూతన శ్రీ దర్శన హాస్పిటల్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

## -పూజా కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి వారి మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం డిసిసిబి చైర్మెన్ కూరాకుల నాగభూషణం అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మయూరి సెంటర్ వద్ద గల నూతన శ్రీ దర్శన హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. అనుభవం ఉన్న డాక్టర్ రాకేష్ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించివారి మన్ననలు పొందాలని వారుసూచించారు. అనంతరం శ్రీదర్శన హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూనే బిపిఎల్ కేటగిరిలో ఉన్నవారికి రాయితీ విధానంలో కూడా వైద్యసేవలను అందిస్తూ అన్ని జిల్లాల ప్రజల మన్ననలు పొందేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ రాకేష్ ఉషా శ్రీ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు సాదు రమేష్ రెడ్డి జలగం రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కనకమేడల సత్యనారాయణ శ్రీదర్శన హాస్పిటల్ యాజమాన్యం. గౌని రాంపండు గౌని వెంకటరమణ చింతలచెరువు వీరస్వామి యాదవ్ లక్ష్మీ యాదవ్ ఖమ్మం నగర బీసీ సెల్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 23 డిసెంబర్ 2023 పేజీలు : 8


## ప్రతిపక్ష మొత్తం ఎంపిల సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు




వార్త 8లో

## పంట ఉత్పత్తులను సకాలంలో

# రైతుల నుంచి సేకరించాలి

పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించి రైతులకు అండగా నిలబడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు తెలంగాణ మార్కెఫెడ్ కార్యకలాపాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.



వార్త 2లో



## విద్యార్థులు గణిత శాస్త్రంలో పట్టు సాధిస్తే భవిష్యత్తులో తిరుగుండదు

వార్త 8లో



## అవిశ్వాస తీర్మానంపై తేదీని వెంటనే ప్రకటించాలి

వార్త 2లో

# చిరుధాన్యాల వంటల పోటీలు




వార్త 2లో



## సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

వార్త 8లో




## చక్కటి ప్రతిభతోనే ఉజ్వల భవిష్యత్తు.. నలమోతు సిద్దార్థ

వార్త 2లో




## ఎంపిల సస్పెన్షన్‌ను నిరసిస్తూ ఎంసిపిఐయు నిరసన

వార్త 8లో

# చిరుధాన్యాల వంటల పోటీలు

## కల్మల్ చెరువు లో నిర్వహించిన శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం- గడ్డిపల్లి.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం- గడ్డిపల్లి ఆధ్వర్యంలో శ్రీమతి సుగంధి గృహవిజ్ఞాన శాస్త్ర వేత్త నిర్వహించడం జరిగింది. ఈరోజు మండల పరిధిలోని కల్మల్ చెర్వు గ్రామంలో “కల్మల్ చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ” ఆధ్వర్యంలో కల్మల్ చెర్వు గ్రామంలో స్థానిక కమిటీ కార్యాలయంలో కమిటీ సభ్యులు, సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్స్ జడ్జిలుగా వ్యవహరించి నారు. అందరి సమక్షంలో చిరుధాన్యాల వంటల పోటీలు నిర్వహించారు. ఆసక్తి ఉన్న గ్రామ మహిళలు, గ్రామస్తులు, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చిరు దాన్యాలతో ముఖ్యంగా రాగులు, సజ్జలు,జొన్నలు, కొర్రలు, తదితర చిరు ధాన్యాలతో చేసిన పిండి వంటలకు పోటీలు నిర్వహించి, ఉత్తమమైన వంటలకు గెలుపొందిన వారికి వారికి మొదటి బహుమతి, రెండవ, మూడవ బహుమతులు ఇవ్వడం జరిగింది.మొదటి బహుమతి బచ్చలకూరి మమత (సజ్జలతో లడ్డులు) రెండవ బహుమతి కొప్పునూరి పద్మ, (జొన్నలతో ఇడ్లి) మూడవ బహుమతి అనంతు ప్రమీల (కొర్రలతో ఉప్మా) బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు అంగన్ వాడీ టీచర్స్ ధనలక్ష్మి, సుగుణ, కల్మల్ చెర్వు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బచ్చలకూరి నాగయ్య వైస్ ప్రెసిడెంట్ వెంకటకృష్ణ కోశాధికారి గోవర్ధన్, కమిటీ సభ్యులు కుప్పునూరి మురళి, రువ్వ నరసయ్య, అనంత్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# విస్డం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు మరియు విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు ప్రదర్శించి గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అనీ, అతడు భారతీయుడు కావడం మనకందరికీ ఎంతో గర్వకారణం అని, అతని జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులకు గణితం పట్ల ఉన్న భయం పోవడానికి, ఆసక్తిగా, సులువుగా నేర్చుకోవడానికి ప్రతి సంవత్సరం పాఠశాలలో గణిత నమూనాలను ప్రదర్శించడం, గణిత క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో అన్ని తరగతుల నుండి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నమూనాలు ప్రదర్శించడం అభినందనీయమని, విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో రామానుజన్ లాంటి మహోన్నత వ్యక్తులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు స్రవంతి, సాహిత్య, శ్రీలేఖ,డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించాలి

ఖమ్మం, అక్షిత ప్రతినిధి:

పంట ఉత్పత్తులను సకాలంలో రైతుల నుంచి సేకరించి రైతులకు అండగా నిలబడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు తెలంగాణ మార్కెఫెడ్ కార్యకలాపాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఎరువుల సరఫరా, పంట ఉత్పత్తుల కొనుగోళ్లపై మంత్రి ఆరా తీశారు. రైతులకు మద్దతు ధర వివరాలను తెలుసుకున్నారు. ఈ సమీక్షలో మార్కెఫెడ్ జనరల్ మేనేజర్, మేనేజర్ ప్రొక్యూర్మెంట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకొని పంట ఉత్పత్తుల డిమాండ్లను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు.

ఇతర రాష్ట్రాల మార్కెఫెడ్ నిర్వహించే కార్యకలాపాలను తెలుసుకొని విధానాలు రూపకల్పన చేయాలని చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా వినియోగం తగ్గించే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. మార్కెఫెడ్ చేపట్టే అన్ని కార్యకలాపాలు రైతులకు అండగా ఉండేలా ఉపయోగపడాలన్నారు. సంస్థ నష్టాలను తగ్గించుకొని లాభాలను గడించే విధంగా సంస్థ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# అవిశ్వాస తీర్మానంపై తేదీని వెంటనే ప్రకటించాలి

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

భువనగిరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై సొంత పార్టీ కౌన్సిలర్లే అసమ్మతిగా ఉన్నారని భువనగిరి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరు కావడమే దీనికి నిదర్శనమన్నారు. విశ్వాసం కోల్పోయిన మున్సిపల్ చైర్మన్ పై వైస్ చైర్మన్ పై మున్సిపల్ అవిశ్వాస తీర్మానానికి తేదీని వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్లు హాంకారపూరితంగా సొంత పార్టీ కౌన్సిలర్లను ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లను అవమాన పరుస్తూ అగరవపరుస్తూ కార్మికులను అధికారులను సైతం వారి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన తీరును ఈరోజు జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం వెంటనే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రాజీనామా చేయాలని రాయగిరికు రెండు జోడు పదవులను దక్కించుకొని వాళ్లకే ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి వైఖరి పట్ల పట్టణ ప్రజలంతా ఆత్మగౌరవ పోరాటంలో భాగమే సపక్ష పార్టీ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడం భువనగిరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ అర్హత కోల్పోయారు కావున వెంటనే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాయకుండా అవిశ్వాస సమావేశ తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పచ్చల హేమలత జగన్మోహన్, వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్,ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్ నజీమా సలావుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్ కూర వెంకటేష్ ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# చక్కటి ప్రతిభతోనే ఉజ్వల భవిష్యత్తు..నలమోతు సిద్దార్థ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

మిర్యాలగూడ పట్టణం సంతోష్ నగర్ శివాని హైస్కూల్లో జాతీయ గణిత శాస్త్ర దినం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న స్థాయి నుండి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచేలా మెళుకువలు నేర్చుకోవాలని అలాగే విద్యతోపాటు సమాజములో వచ్చే రుగ్మతలను ఎలా ఎదుర్కోవాలో ఇటువంటి అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను తిలకించి మెరుగైన నైపుణ్యం కనబరిచిన వారిని అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ లలిత హతిరాం నాయక్, పెద్ద కోటిరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, పాఠశాల యాజమాన్యం కె.శ్యాంసుందర్రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు , విద్యార్థులున్నారు.



# యువత సమాజసేవతో పాటు అన్ని రంగాలలో రాణించాలి









కాంగ్రెస్ నాయకులు వంగవీటి రామారావు కందుల కోటేశ్వరరావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో యువ నాయకులు ఎండి అక్బర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,కోదాడ పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ షాబుద్దీన్ పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ యువత పెడదారిన పడకుండా సమాజ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరంలో బ్లడ్ డొనేషన్ చేసిన వారికి పండ్లు, జ్యూస్ పంపిణీ చేయడం జరిగింది. తధానంతరం విజయవాడ రోడ్డులో గల శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎండి అక్బర్ మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ డొనేషన్, అనాధ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దగడు సాయి, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**చేర్యాల,డిసెంబర్ 22 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని పెద్దరాజుపేట గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా వచ్చే బడ్జెట్ తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూనె వెంకటేష్, చేర్యాల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు, గ్రామ కార్యదర్శి రమేష్ మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వార దర్శనంతో ముక్తి

**-కోటి పుణ్యాలకు సాటి ముక్కోటి ఏకాదశి**

**-భక్తులకు ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం సందర్భంగా బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలని అన్నారు.కోటి పుణ్యాలకు సాటి ఒక ముక్కోటి ఏకాదశి గా పేర్కొంటారని చెప్పారు.మహా విష్ణువు దర్శనం తో మనలోని అజ్ఞానం తొలగి శాశ్వతమైన శాంతి జ్ఞానాన్ని కలుగజేస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం అన్నారు. ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తి శ్రద్ధలతో దైవాన్ని పూజించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని నామ ఆకాంక్షించారు.వైకుంఠం తలుపులు తెరుచుకునే వేళ ఈ పర్వ దినాన ఆ భగవంతుడు ముక్కోటి దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తారని దర్శించుకుని ముక్తిని పొందాలన్నారు.ఉత్తర ద్వార దర్శనం ద్వారా ఆ మహా దేవుడిని దర్శించుకుంటే మనల్ని వెంటాడుతున్న సమస్యలన్నింటికి పరిష్కారం లభించడంతో పాటు మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసమని తెలిపారు. పవిత్రమైన ఈ పండుగ పర్వదినాన అన్ని దేవాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. భక్తులందరూ వైకుంఠ ద్వార దర్శనం లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# జనగామ జిల్లా పెంబర్తి శివారులో గుర్తు తెలియని శవం లభ్యం..?

**జనగామ పోలీసులకు సమాచారం ఇవ్వండి...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలో శుక్రవారం రోజున ఉదయం పెంబర్తి, సమీపంలో వరంగల్ - హైదరాబాద్ రహదారి 39వ సర్వే రాయి కి 45మీటర్ల దూరంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది. ఇట్టి వ్యక్తి చామనచాయ రంగులో సుమారు 5.4” అడుగుల ఎత్తు కలిగి 25 - 30 సంవత్సరాల వయసు గల వాడై ఉన్నాడు.అట్టి వ్యక్తి రెండు కాళ్లకు నల్లటి దారం కట్టి, ఒక చేతికి రాగి కడియం ఉంది . దుస్తులు నీలి రంగు టీ షర్ట్, నల్ల స్వెట్టర్ , వాయిలెట్ రంగు నైట్ ప్యాంట్ ధరించినాడు.ఇట్టి వ్యక్తికి సంబంధించి ఎవరికైన సమాచారం తెలిసిన వెంటనే జనగాం పోలీస్ వారిని సంప్రదించగలరు.
జనగాం పోలీస్ స్టేషన్ నంబర్: 8712685032ఎస్ ఐ జనగాం: 8712685260%వానూ% జనగాం: 8712685202 కు తెలుపగలరు.





# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ అక్షిత ప్రతినిధి:-**

మహబూబాబాద్ జిల్లాలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. గణితంలో రామానుజన్ చేసిన సేవలను కొనియాడుతూ భారత ప్రభుత్వం 2012 నుంచి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించిందన్నారు. భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ 2011 డిసెంబర్ 26న, మద్రాసు యూనివర్సిటీలో జరిగిన రామానుజన్ 125వ జయంతి వేడుకలకు హాజరై ఈ ప్రకటన చేశారని అన్నారు. అప్పటి భారత ప్రభుత్వం 2012లో రామానుజన్ చిత్రంతో పోస్టల్ స్టాంపును కూడా విడుదల చేసిందాని అన్నారు. గణితశాస్త్ర అధ్యయనానికి ప్రోత్సాహకం మద్రాసు వర్సిటీలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ.. గొప్ప గణిత శాస్త్రజ్ఞుడికి నివాళిగా, మా ప్రభుత్వం రామానుజన్ జన్మదినం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా, 2012 సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా ప్రకటించాలని నిర్ణయించిందన్నారు. భారతదేశానికి గణితంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉందని, మనం దీన్ని




ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా, మన దేశంలో గణిత శాస్త్ర అధ్యయనానికి అదనపు ప్రోత్సాహాన్ని అందించడంలో ఈ చర్యలు సహాయపడతాయని చెప్పారు. పాఠశాల విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిట్స్ తయారుచేసి పిల్లలకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, స్వప్న, సారిక రాణి, లింగస్వామి, రాజేందర్, పల్లవి ,శ్యాంప్రసాద్, హరి ప్రసాద్, అక్బర్ ,రామచందర్, రమేష్, అబ్దుల్లా, కుమారస్వామి, ఉపేందర్,మహేష్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానంను ఉపసంహరించుకున్న ఇద్దరు ఎంపిటిసి సభ్యులు



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ పై ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆర్డివో సూరజ్ కుమార్ కు ఎంపిటిసి సభ్యులు వినతిపత్రం అందించిన విషయం తెలిసిందే తలకొండపల్లి మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా అందులో మెజార్టీ ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆర్డిఓ కు పత్రాన్ని అందించారు. అవిశ్వాసానికి మద్దతు ఇచ్చిన ఏడుగురులో నుంచి ఇద్దరు అనగా చౌదర్పల్లి ఎంపిటిసి సభ్యురాలు మాడుగుల పెంటమ్మ, తలకొండపల్లి ఎంపిటిసి సభ్యురాలు పెరుమళ్ళ హేమ రాజు ఆర్డివో ముందు తమ మద్దతును ఉపసహరించుకున్నారు. దీంతో అవిశ్వాస తీర్మానానికి సరిపడా మెజార్టీ తగ్గిపోవడం విశేషం.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపెంటలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నిఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ యొక్క గణిత సమస్యల సాధన అంకెలతోతాను ఆటలాడుకోవడం ఇట్టే విషయాలను దృష్టి అందుంచుకొనిశ్రీనివాసరామానుజన్ యొక్క గణిత ప్రతిభను గుర్తించి ఆయన జీవితంనుంచి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని అలా పొందినప్పుడే ఆయన ఆశయాలను మనం నెరవేర్చినటు అవుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, మాలి జగన్మోహన్, వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, నల్ల మేకల వెంకయ్య, చైతన్య లత, శ్రీధర్ కుమార్, చాడా విజయనిర్మల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రెడ్డి కి అభినందనలు వెల్లువ.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఆర్వోగా నియమించబడిన అయోధ్య రెడ్డిని శుక్రవారం గాంధీ భవన్ లో ఆత్మీయ సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియచేసిన సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, టీపీసీసీ అధికార ప్రతినిధుల బృందం ఉన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి.

## కీతవారి గూడెం లో ఘటన.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గత రాత్రి 08.00 గంటల సమయంలో మృతుడు బంటు శ్రీకాంత్ వయసు. 35 సం!!లు, తనకు ఉన్న టివిఎస్ జూపిటర్ పై మిర్యాలగూడ వెళ్ళి తిరిగి హుజూర్ నగర్ లోని తన ఇంటికి వస్తుండగా కీతవారి గూడెం గ్రామం బస్ స్టాఫ్ వద్ద తన వాహనం అదుపు తప్పి రోడ్డు పై పడిపోవడంతో తలకు బలమైన గాయాలు అయి అక్కడిక్కడే మృతి చెందినాడు . ఈ రోజు మృతుని భార్య బం టు మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని. మృతునికి ఇద్దరు పాపలు ఉన్నారు. అని ఎస్ఐ పి వెంకట్ రెడ్డి తెలిపారు.



# ఎమ్మెల్యే పల్లాను కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కొండి వెంకటరెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ,కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని జనగామలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపుకై కృషి చేసిన బచ్చన్నపేట మండల కార్యకర్తలకు ,నాయకులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎల్లప్పుడూ కార్యకర్తలకు జనగామ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మనఆంజనేయులు గౌడ్, చింతల వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# 'పీఎం విశ్వకర్మ యోజన' వినియోగించుకోవాలి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలని మరిపెడ మండల అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతు విశ్వకర్మ, దోబీ, నాయీబ్రా హ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి తదితర చేతివృత్తులవారు, కళాకారులకు పరికరాల కోసం సహకారం అందిస్తారని తెలిపారు. అర్హులకు సర్టిఫికెట్, ఐడీకార్డు తోపాటు పారిశ్రామిక పనిముట్ల (ట్రైనింగ్ టూల్ కిట్) కొనుగో లుకు రూ..15 వేల ఆర్థికసాయం చేస్తారని పేర్కొన్నారు.

# సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

సేవాలాల్ జయంతి రోజైనా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ నాయక్, కౌన్సిలర్ లావూరి రవి నాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు మాన్య నాయక్,సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు దీరావత్ మోహన్ నాయక్ లు కోరారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు అతి పవిత్రంగా జరుపుకునే సేవలాల్ పండుగ ఉత్సవంలో భారీ ఎత్తున పాల్గొనేందుకు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



కోరారు.ఈ విషయమై మిర్యాలగూడ ఎంఎల్ ఏ బత్తుల లక్ష్మారెడ్డి కలిసి కోరారు.కార్యక్రమంలో అజ్మీరా రాంబాబు, లావూరి శ్రీను తదితరులున్నారు.

# ప్రజాస్వామ్య మనుగడ కోసం మోదీని గద్దెదించాలి

## -అంబేద్కర్ విగ్రహం ముందు ఇండియా కూటమి నేతల పిలుపు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మోదీని గద్దె దించాలని ఇండియా కూటమి ఖమ్మం జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.శు క్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు 146 మంది ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులను అప్రజాస్వామికంగా గెంటి వేయడాన్ని నిరశిస్తూ మోదీ హఠావో దేశ్ బచావో మోదీ నియంతృత్వం నశించాలి అని ఇండియా కూటమి కార్యకర్తలు నల్ల జెండాలు ధరించి నినాదాలు చేశారు.నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మోదీ ప్రజలను గాలికొదిలి ప్రతిపక్షాలను వేదించడమే లక్ష్యం గా పనిచేస్తున్నాడని విమర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి ని గెలిపించి ప్రజాస్వామ్యం ను పునరుద్ధరించాలన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంత రావు మాట్లాడుతూ ఇండియా కూటమి మోదీ అప్రజాస్వా మిక విధానాలపై పోరాడుతుందని అన్నారు.ఇదిప్రజాస్వామ్యం కోసం




పోరాటం అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంటు లో 146 మంది పార్లమెంటు సభ్యులు ను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ మోదీ హిట్లర్ కంటే దారుణమైన పాసిస్టు విదానాలు అనుసరిస్తున్నారని ఇండియా కూటమి ఐక్యంగా నిలిచి మోదీతో పాటు ఆయన విదానాలు ఓడించాలని అన్నారు.సిపిఐ యంల్ (ప్రజాపందా) జిల్లా నాయకులు గొకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలి అంటే మోదీని ఓడించాలని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మహిళా కాంగ్రెస్ నేత దొబ్బల సౌజన్య సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు శ్రీకాంత్ మీరా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రజాపందా నాయకులు ఆవుల అశోక్ మంగతాయారు ఆప్ నాయకులు స్వర్ణ సుబ్బారావు గంధం పుల్లయ్య పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన పరికపల్లి శ్రీను

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

హైదరాబాద్ సచివాలయంలో రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మునగాల సర్పంచ్ పరీకపల్లి శ్రీను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు.పోంగులేటీ శీనన్న ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్దిలో దూసుకపోతుందని ఆకాంక్షించారు. పోంగులేటీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బానోత్ నాగరాజ్ పాపాగంటి చిన్న బాబు దేవర కొండలు రంజిత్ పాల్గొన్నారు.



# ఘనంగా.జాతీయ గణిత దినోత్సవం..

మేడ్చల్, అక్షిత బ్యూరో :



దుండిగల్ పురపాలక పరది బౌరంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం. జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, రంగోలి, ఉపన్యాస పోటీలు వంటివి నిర్వహిం చడమే కాకుండా మాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి. ఇందులో విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం. ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలలో, మరియు ఎగ్జిబిషన్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు. ఎన్ రాంరెడ్డి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని గణిత పరిజ్ఞానం జీవితంలో మనకు అనేక సమస్యలకు పరిష్కారం చూపించడంతోపాటు మన ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మదన్ రెడ్డి, ప్రదీప్ రావు, రాజేష్, పద్మప్రియ, రేణుక, ధనరాజ్ ,రాజు,సుజాత, రాజేందర్, మహితారాణి, విజయలక్ష్మి, గీత, పాల్గొన్నారు....

# ఘనంగా శ్రీ శ్రీనివాసన్ రామానుజన్ జయంతి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

శ్రీనివాసన్ రామానుజన్ జయంతిని మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ సాయిటెక్నోస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత పరికరాలతో గణిత నమూనాలతో పలు డాన్సులు, నాటిక, ప్రయోగాలు విద్యార్థులు అద్భుతంగా తయారుచేసి తల్లిదండ్రులు అతిథుల ప్రశంసలు పొందారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం.బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శ్రీ శ్రీనివాసన్ రామానుజన్ లాగా గణితంలో గొప్ప ఖ్యాతిని సాధించాలని కోరారు. ప్రిన్సిపాల్ కందాల శ్రీనివాసాచారి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అనిల్, రఫీ, రవి, వెంకటేశ్వర్లు, వసంత, సత్యవతి, వరలక్ష్మి, పుష్పమ్మ, ఉమా అనూష మాధవి లావణ్య, సౌమ్య, సునీత, రషీదా,సునీత, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించి ఖమ్మం నగరపాలక సంస్థ వైరా మధిర సత్తుపల్లి మునిసిపాలిటీలు సుడా పరిధిలో లే-అవుట్ల ఆమోదం కొరకై అందిన (23) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ విద్యుత్ ఇరిగేషన్ రోడ్లు భవనాల టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు.గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ ఖమ్మం ఆర్డీవో జి గణేష్ జెడ్పి సిఇఓ అప్పారావు డిపిఓ హరికిషన్ పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు డిటిసిపిఓ ప్రసాద్ టిపిఓ వికాస్ సత్తుపల్లి మధిర వైరా మున్సిపల్ కమీషనర్లు సుజాత రమాదేవి కరుణాకర్ రెడ్డి తహశీల్దార్లు ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన, నిడిగొండ నరేష్ కుమార్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేశంగౌడ్ ఐ ఎ ఎస్ గారిని హైదరాబాద్ లోని వారి ముఖ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తూ శాలువాతో సన్మానిస్తు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యాలయాల అభివృద్ధికి, విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి తిసుకురవలసిన సంస్కరణల గూర్చి కొద్దిసేపు చర్చించడం జరిగింది. అనంతరం నరేష్ కుమార్ మాట్లాడుతూ మన జనగామ ప్రాంత వాసి ఇంతటి అత్యుత్తమ స్థానంలో ఉంటూ రాష్ట్రాభివృద్ధికి ఎంతో సేవలందిస్తు ఎనలేని కృషిచేస్తుండడం మనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. జనగామ జిల్లా ఓబుల్ కేశవపూర్ గ్రామంలో జన్మించిన బుర్ర వెంకటేశం గౌడ్ చిన్న వయసు నుంచి ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని తను జన్మించిన కేశవాపూర్లో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదువుకొని, 8,9 ,10,వ తరగతి 10 కిలోమీటర్ల దూరం ఉన్న బచ్చన్నపేటకు సైకిల్పై వచ్చి వెళ్లేవాడు. బచ్చన్నపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఎందరో ఉన్నారు. ఇప్పటికీ కొంతమంది మిత్రులు నాకు కలుస్తూ ఉంటారు. అప్పటి విషయాలు, ఇప్పటి విషయాలను నెమరు వేసుకున్నారు. అంచలంచలుగా ఎదుగుతూ ఎన్నో ఉన్నంత పదవులు చేసిన గొప్ప వ్యక్తి అని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఎంతో మంది యువతకు తను ఆదర్శమని కొనియాడారు...!



# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి




**వరంగల్,అక్షిత బ్యూరో :**

హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా, మీరు గాని లేక మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని, మరియు మైనర్ డ్రైవింగ్ కేస్ లలో మీ యొక్క వాహనం సీజ్ చేయబడితే తేదీ. 26-12-2023 నుండి 30-12-2023 శనివారం రోజు వరకు హన్మకొండ 2%అం% క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" ఉన్నదని కావున.తమ పై కానీ, తమకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, తాము కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా క్లోజ్ చేయ బడతాయని అన్నారు.

1) డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్.

2) డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్ మరియు మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలి.

3) మైనర్ డ్రైవింగ్ కేసుల కు సంబంధించిన కేసులు ఉన్నవారు ,బర్త్ సర్టిఫికెట్, లేక ఎస్సెస్సి మెమో మొదలైనవి తీసుకుని రావాలి.

ఈ "లోక్ అదాలత్" లో తక్కువ జరిమానా తో కేసు క్లోజ్ చేసుకోవచ్చునీ కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరనీ

వరంగల్ ట్రాఫిక్ పోలీసులు
జి. సీతారెడ్డి.
ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,
పీ ఎస్ ,హన్మకొండ ట్రాఫిక్
8712685109
కోర్టు కానిస్టేబుల్
రమేష్ 9989836589 ఈ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# పోచన్నపేట పంచాయతీ కార్యదర్శి పై అధికారుల విచారణ ...

### పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ..

### జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ పంచాయతి కార్యదర్శి ధరావత్ వెంకటేశ్వర్లు అవినీతి,నిధుల అక్రమార్జన చేశారని గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదు పై శుక్రవారం క్షేత్ర స్థాయిలో జిల్లా అధికారులు విచారణ జరిపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి మాట్లాడుతూ పోచన్నపేట గ్రామంలో వార్డు సభ్యులు అధికారులకు చేసిన ఫిర్యాదులో ఇంట్టి నిర్మాణ అనుమతులకు , లేఔట్ పర్మిషన్లకు , నిధుల చెల్లింపుల విషయం లోను అవినీతికి



పాల్పడినట్లు లిఖిత పూర్వకంగా వివరించగా వాటిపై విచారణ జరిపినామన్నారు , వార్డు సభ్యుల ఫిర్యాదులోని అంశాలపై కార్యదర్శితో చర్చించి రికార్డులను పరిశీలన చేసినట్లు సంబంధిత తీర్మాన మినిట్ బుక్కులు , రికార్డు బుక్కులను తమ వెంట తీసుకువెళ్లినట్లు, పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తామన్నారు. ప్రస్తుతం కార్యదర్శి తీర్మానం బుక్కులో వార్డు సభ్యుల హాజరు సంతకాలు నమోదు చేయనందు పై మెమో జారీ చేసి, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ , గ్రామ సర్పంచ్ గట్టు మంజుల , ఉప సర్పంచ్ జూల పెద్ద కృష్ణ , వార్డు సభ్యులు మేకల ఉపేందర్ రెడ్డి , జూల చిన్నకృష్ణ ,పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు ...

# విశాఖ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర వేడుకలు

**విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం విశాఖపట్నంలోని గాజువాకలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర వేడుకలు జరిగాయి దాదాపు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాజెక్టులను రూపొందించి తల్లితండ్రులకు వివరించారు బెంగళూరులోని ప్రధాన కార్యాలయం నుంచి ఆన్లైన్లో వివిధ పోటీలు నిర్వహించారు సంస్థ చైర్మన్ వాస శ్రీనివాస్ డైరెక్టర్ వాస మాధవి ప్రిన్సిపల్ జి భారతి వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టిల నేతృత్వంలో కోఆర్డినేటర్ దివ్య ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.







సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు ఈ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. బీహెచ్ఈఎల్ సంస్థ పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసింది.



# పార్లమెంటులో ఎంపీల సస్పెన్షన్ వేటుకు కాంగ్రెస్ నాయకుల నిరసన

**చేర్యాల,డిసెంబర్ 22 అక్షిత ప్రతినిధి:**

ఏఐసిసి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు,గురువారం చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, మోడీ ప్రభుత్వానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీ పార్లమెంటులో 142 మంది ఎంపీలను సస్పెన్షన్ వేటు వేయడం బిజెపి ప్రభుత్వ నియంతృత్వ వైఖరి అవలంబిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, చేర్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి బందెల మైపాల్ రెడ్డి, లెనిన్ నగర్ సర్పంచ్ సబిత భాస్కర్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల నాగుల్



గౌడ్, దాసరి శ్రీకాంత్, బుడిగే వెంకటేష్ గౌడ్, కాటం శ్రీనివాస్, నీలం సన్నీ, చింతల మల్లేశం,ఎండి కాజా,గుస్కా కృష్ణ, అంబాల బుచ్చు రాములు గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్, పోతుగంటి ప్రసాద్ గౌడ్, బుట్టి యాదగిరి, జిల్లా వెంకటేశం,నర్ర మహేష్, మేడి చెల్లి రాకేష్, పచ్చిమట్ల సత్తయ్య, కమలాపురం కిష్టయ్య, దినేష్, ఎండి నవాజ్, నీలం వినయ్, ఖాతా శీను, జింకల మోహన్, పెద్దుట్ల మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీ బాల్ పోటీలకు గొర్రెకుంట విద్యార్థి

**వరంగల్,అక్షిత బ్యూరో :**




ఈనెల 13,14,15వ తేదీలలో నారాయణపేట ఎన్.టి.ఆర్. క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీ బాల్ పాఠశాలల ఎంపిక పోటీలలో పద్నాలుగు సంవత్సరాల విభాగంలో గీసుకొండ మండలం 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్. అన్న పాల్గొని పథకం సాధించింది. తన క్రీడా ప్రతిభతో ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ పట్టణంలో జరుగు జాతీయస్థాయి వాలీబాల్ పాఠశాలల క్రీడలలో పాల్గొనే తెలంగాణ బాలికల జట్టుకు పద్నాలుగేళ్ల వయస్సు కేటగిరీ లో ఎంపిక అయ్యిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, పి.ఇ.టి.రఘువీర్ తెలిపారు క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు, కార్పొరేటర్, స్థానికులు అభినందించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా,కాజీపేట వెంకటరమణ

**వరంగల్,అక్షిత బ్యూరో :**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన గర్భస్థ పూర్వ గర్భ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994 పైన జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.సమావేశాన్ని ఉద్దేశి ఉద్దేశించి వారు మాట్లాడుతూ,ప్రైవేట్ ఆస్పత్రిలో, డయాగ్నస్టిక్ సెంటర్లో, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు సహకరించిన, నిర్వహించిన ప్రోత్సహించిన వారి పైన యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ, నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, చదువులో గాని, వివిధ శాఖలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి అధికారులులే కాకుండా రాజకీయ రంగంలో కూడా మహిళలే ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా లీగల్ సెల్ అథారిటీ రేవతి మాట్లాడుతూ, డాక్టర్ వృత్తి చేసుకుంటూ ప్రజలకు న్యాయం చేయాల్సిన డాక్టర్లు మహిళల పట్ల అన్యాయం చేయకూడదని ఎవరైనా గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపైన కఠిన చర్యలు తప్పవని, మండల స్థాయి గ్రామస్థాయిలో పిసి ,పీ ఎన్ డి టి.ఆక్ట్ పైన అవగాహన కల్పించాలని అందులో భాగంగా మండల స్థాయిలో ఒక బృందంగా ఎమ్మార్వో, ఎంపీడీవో, సిడిపిఓ ,వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,. ప్రవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఫోం-%ఎవట% సకాలంలో కార్యాలానికి పంపకపోతే వారికి నోటీసులు అందిస్తామని తెలిపారు. అనంతరం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరుశరాములు మాట్లాడుతూ, ప్రజలందరికీ ఈ ఆక్ట్ పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఆడపిల్లల నిష్పత్తి తక్కువ ఉన్న గ్రామాల్లో ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఇల్లీగల్ అనవసరమైన అబార్షన్ల పైన నిఘా పెంచాల్సిన అవసరం ఉందని, ఈనాటి సమావేశంలో రెన్యువల్ కొత్తగా రిజిస్ట్రేషన్ మరియు ప్రచార నిమిత్తం అవసరమైన కలపత్రాలు ఫాంబోర్డ్స్ వంటి ప్రచార సాధనాల పైన సమావేశంలో తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ ఐ ప్రకాష్ రావు డిప్యూటీ డీఎంహెచ్వో రేవతి డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ వరంగల్, డాక్టర్ నరసింహస్వామి అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిషరాములు, డిప్యూటీ డెమోలు అనిల్ కుమార్ , నవీన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# వరల్డ్ రికార్డ్ సాధించిన మహా పురుషుడు చింతల కృష్ణ రెడ్డి

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 22**

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులవుతారు అన్నది ఎంత నిజమో అది ఆయన నిజం చేశాడు ఘట్కేసర్ మండల్ అంకుశాపూర్ గ్రామానికి చెందిన 49 సంవత్సరాల చింతల కృష్ణ రెడ్డి నకల్ పుషప్స్ 60 సెకండ్లలో 133 చేసి వరల్డ్ రికార్డ్ సాధించారు పోచారం మున్సిపల్ పరిధి అన్నోజిగూడ తులుప్స్ హోటల్లో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కృషి చేస్తే ఈరోజు ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. దీనికోసం అహర్నిశలు కష్టపడ్డానని ఒకసారి చేతులు భుజం బ్రేక్ జరిగి వాటర్ ఫామ్ అయినా పట్టు విడవకుండా విజయం సాధించనని అన్నారు ఏదైనా విజయం సాధించాలంటే పట్టుదల ముఖ్యమని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్ సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ కుమార్, శ్రీకాంత్, చంద్రమౌళి, సునీల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....






# విద్యార్థులు గణిత శాస్త్రంలో పట్టు సాధిస్తే భవిష్యత్తులో తిరుగుండదు

**అక్షిత , చిట్యాల :**

గణితశాస్త్రం విద్యార్థుల మేధాశక్తిని పదును పెట్టడంలో కీలక భూమిక పోషిస్తుందని, ఈ శాస్త్రంలో పట్టు సాధిస్తే విద్యార్థులకు భవిష్యత్తులో తిరుగుండదని మహాత్మా గాంధీ యూనివర్సిటీ గణితశాస్త్ర ప్రొఫెసర్ ఆర్.ఉపేందర్ అన్నారు. శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాసన్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గణిత శాస్త్ర ఉపకరణాల ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ ని స్పూర్తిగా తీసుకొని గణిత శాస్త్రంలో రాణించాలన్నారు. సులువైన మెలకువల ద్వారా గణిత శాస్త్రంలో ప్రతిభ చాటవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత శాస్త్ర ఉపకారణాలను ఆయన పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బోడ్డు యాదగిరి, డైరెక్టర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

# పాస్టర్లకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన అందే విజయ్ కుమార్



**చేర్యాల,డిసెంబర్ 22 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని షాలెం ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా,శుక్రవారం సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది పాస్టర్స్ లకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృపావరం, కుమార్, ప్రభాకర్, జాన్ లు మరియు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**అక్షిత, చిట్యాల :**

పార్లమెంటు లో భద్రతా వైఫల్యం పై ప్రశ్నించిన విపక్షా ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ ను అవహేళన చేసిందని విమర్శించారు. విపక్ష సభ్యులను పార్లమెంట్ నుండి సస్పెండ్ చేసి తమకు అనుకూలంగా ఉన్న చట్టాలను మూజువాణి ఓటుతో ఏకపక్ష తీర్మానాలు ఆమోదం చేసుకోవటం శోచనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, చిట్యాల మండల పార్టీ రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు లోడె విష్ణుమూర్తి, జిట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు...

# ప్రతిపక్ష మొత్తం ఎంపిల సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు



## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్ సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులను 146 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతులను నొక్కే విదంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యనికి చీకటి రోజులని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిజెపి ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాంబు లేసి దేశం మొత్తం విస్తుపోయేవిదంగా ఘటన జరిగిందన్నారు, దీన్ని వ్యతిరేకిస్తూ దీనిపైన సమగ్ర విచారణ జరపాలని పార్లమెంటు భవనానికి భద్రత లేదు. భద్రత వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభ, లోక్ సభ నుండి ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమన్నారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎలాంటి చర్యలు లేవన్నారు. బిజెపి ఎంపీ పాసులు ఇచ్చిన అతనిపైన చర్యలు తీసుకోవాలి, సస్పెండ్ చేయాలి, సభ్యత్వాన్ని రద్దు చేయాలి కానీ పార్లమెంటు భద్రతకు ముప్పు వాటిల్లేలా చేసిన వ్యక్తిని వదిలిపెట్టి ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేయడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. భద్రత గురించి రాజ్యం గురించి గొప్ప దేశభక్తి గురించి గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధానమంత్రి మోడీ గాని, హెూం మంత్రి అమిత్ షా గాని కనీసం భద్రతపై నోరుమేదుప లేదు వారి తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? కేంద్రం నియంతృత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రెమడాల పరుశు రాములు, వరలక్ష్మి, టీ.రామ్మూర్తి, నాయకులు ప.రామూర్తి, పిల్లుట్ల సైదులు, ప్రమీల, అరుణ, పూలమ్మ పాల్గొన్నారు.

# ఎంపిల సస్పెన్షన్‌ను నిరసిస్తూ ఎంసిపిఐయు నిరసన

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ కేంద్ర కమిటీల పిలుపుమేరకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు నుంచి ఎంపీలను అప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని ఖండించారు. ఇటీవల పార్లమెంటులో పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరపాలని దోషులనుకఠినంగా శిక్షించి దేశభద్రతను కాపాడాలని ఎంసిపీఐయు, ఆర్ఎంపిఐ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి పొగ బాంబుపై సమాధానం ఇవ్వకుండా ఎంపీల నోరు నొక్కి ఎందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి నిలదీసిన 144 ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని ఎంసిపిఐ ఆర్ఎంపిఐ పార్టీలు ఖండిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడాన్ని నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు వైఖరిని మానుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ పార్టీల నాయకులు ప్రజలకు పిలుపుని వ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్, వీరన్న, జ్యోతి, లచ్చయ్య, సందీప్, సాలమ్మా, యాదమ్మ, యల్లమ్మ, అనసూర్య పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో పల్లెల పనుల వివరాలివ్వాలి... బిజెపి నేతలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం పథకాల ద్వారా అమలు చేస్తున్న పనుల వివరాలు ఇవ్వాలని బిజెపి నాయకులు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, డంపింగ్ యార్డుల నిర్మాణం, నర్సరీల ఏర్పాటుకు అయిన ఖర్చు సక్రమంగా ఇవ్వాలని కోరారు. పదేళ్లలో గాంధీజీ కలలను ప్రధాని మోడి నిజం చేశారన్నారు. కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చ జిల్లా ప్రధనకార్యదర్శి డి. రాజశేఖర్ నాయక్, దళిత మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరంగి శ్రావణ్ కుమార్, బిజెపి మండల కార్యదర్శి ఎం. విజయ్, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, బాబానాయక్, సుబ్రహ్మణ్యం, బాలుణాయక్, ప్రసాద్ నాయక్, లింగాణాయక్ లున్నారు.

